ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Largest Circulated Telugu Daily Published From The Capital

Regd. No. H/SD-6: ఉదయం

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

113183

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5–40	6–00	6–60
మూడు నెలలకు	16–20	18–00	19–80
అర్ధ సంవత్సరానికి	32–40	36–00	39–60
సంవత్సరానికి	64–80	72–00	79–20

వివరాలకు — సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్–3 (ఆం.ప్ర)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
బ్యాలెన్స్ 249 సెం మీ వరకు సెం మీ 19 1.40
కంటాక్టు 250 సెం మీ. పైన 12 సెంటీ 1.80
కంటెంపో ఇంచర్లు, కోట్ చేయబడినవి 5.60
కంటెంపో అడ్వర్టైజ్‌మెంట్ రేటు సెం మీ 4.40
ప్యాసర్స్ బ్యాలెన్స్ 88.00
కంటాక్టు 12 సెంటీ 87.50
(సర్క్యులేషన్ ఆధారం)
వివరాలకు. అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి : 14 సంచిక 271 • సికిందరాబాద్ 8—7—1974 సోమవారం • 4 పేజీలు : 18 పైసలు

నిర్బంధ డిపాజిట్ల వల్ల కనీసం 500 కోట్ల రూపాయల మేరకు చెలామణీ తగ్గే అవకాశం

ఔషధాలు, ఆహార పదార్థాల కల్తీపట్ల రాజమల్లు ఆందోళన

విజయవాడ, జూలై 7 (పి టి ఐ)

కొందరాలలోనే కాకుండా ఆహారపదార్థాలలో కల్తీ పెక్కు ఇతర రంగాలలో కూడా జరుగుతుండడం పట్ల రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు ఆందోళన వ్యక్తంచేసారు.

కృష్ణాజిల్లా మందుల దుకాణదారులకు సన్మాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఒకవేళ దురాగతాన్ని వెంటనే అరికట్టకపోయినట్లయితే జాతి ఆరోగ్యం క్షీణించి పోతుందని ఆయన హెచ్చరించారు.

మంచి మందులను మాత్రమే ప్రజలకు సరఫరా చేయవలసిందిగా ఆయన మందుల దుకాణదారులను కోరారు.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ డి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

సమావేశానికి శ్రీ ఎం. కె. గుప్త ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎ. సుబ్బారావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఎ. ఐ. సి. సి. కి అహమద్ రాజీనామా

న్యూఢిల్లీ జూలై 7 (పి టి ఐ)

శ్రీ వకుద్దీన్ అలీఅహమద్ నేడు ఏ ఐ. సి. సి. సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు.

కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి వివరణ: ద్రవ్యోల్బణ నిరోధ కార్యక్రమంలో ఉత్పత్తికి ప్రాధాన్యం

న్యూఢిల్లీ జూలై 7 (పిటిఐ)

జీతాలు, కరువుభత్యం పెరుగుదలలో 50 శాతాన్ని "నిర్బంధ డిపాజిట్"గా ఉద్యోగులు, కంపెనీలిచ్చి డివిడెండ్లలో కొంతభాగం చెల్లించకుండా నిలిపివేసేట్లు ప్రభుత్వం రూపొందించిన పథకాల వల్ల మొదటి సంవత్సరంలోనే 5 కోట్ల వందల రూపాయల మేరకు నోట్ల మున్మరం తగ్గుతుంది.

కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ బి. డి. పాండే నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.

ఈ చర్యవల్ల ధరలపై ఎటి ప్రభావం ఉంటుంది అనే విషయాన్ని ఇమిత్తంగా ఇప్పుడే నిర్ణయించడానికి వీలుండదు. ధరల తగ్గుదలకు కృషి చేయాలన్నదే ప్రభుత్వ ఆశయం అయితే ఈ నోట్ల మున్మరం తగ్గింపు చర్యల ప్రధాన ఆశయం పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదల అన్నారాయన.

జీతాల పెరుగుదలవల్ల ఎంత మొత్తం ఈ నిర్బంధ డిపాజిట్ కిందికి రాబడగుతుందో అంచనా వేయడానికి వీలు కుదరలేదు. కరువుభత్యం పెరుగుదలవల్ల 1974 జూలైనుంచి 1975 జూన్ కుర్చ

సిక్కిమ్ శాసన సభ్యుల బృందం నేడు ఢిల్లీ రాక

గాంగ్టాక్, జూలై 7 (పిటిఐ)

సిక్కిమ్‌లో ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించాలని కాజి లెండప్ దోర్జీ సిక్కిమ్ అసెంబ్లీలో 32 మంది సభ్యులు రేపు ఢిల్లీ వెళుతున్నారు.

భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఒక ప్రత్యేక విమానంలో ఈ బృందం ఢిల్లీ వెళుతున్నారు.

సిక్కిమ్‌లో పరిస్థితి వ్యవస్థను నెలకొల్పడంలో సహాయం చేసినందుకు గాను ఇండియాకు కృతజ్ఞత తెలపడం కోసం తాము ఢిల్లీ వెళుతున్నట్టు దోర్జీ చెప్పారు.

సిక్కిమ్ నూతన ముఖ్యుల పేర్లను జూలై 16న ప్రకటించవచ్చునని కూడా ఆయన అన్నారు.

ప్రతిపక్షాల విలీనానికి గుజరాత్ స్వతంత్ర పార్టీ అనుకూలత

అహ్మదాబాద్, జూలై 7 (పిటిఐ)

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఒక పార్టీని ఏర్పాటు చేయడానికి గాను మార్క్సిస్టులు మినహా మిగతా కాంగ్రెసేతర రాజకీయ పార్టీలు విలీనం కావడానికి గుజరాత్ స్వతంత్ర పార్టీ అనుకూలత ప్రకటించింది.

సంస్థ అధ్యక్షుడు గుజరాత్ రాష్ట్రపతి పరిపాలన సమావేశాలు పెట్టడంలో అలీ పాయాన్ని వ్యక్తపరిచినట్టు ఎన్నికల అధికారుడు శ్రీ పీలు మోదీ నేడు ఇక్కడ పత్రికా చారు.

పార్టీల విలీనీకరణ ప్రతిపాదనను అత్యధిక సంఖ్యాకులు ఎలపరిచారని సమావేశానికి తెలిపారు అయిన పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ప్రస్తుత ప్రభుత్వాన్ని మార్చక తప్పదని జయప్రకాశ్ ప్రకటన

కలకత్తా, జూలై 7, పి టి ఐ.

శాసన సభలకు మంచివారిని పంపడానికి తగిన అనర్హులు ఎన్నికలు వచ్చే వరకు ప్రజలు నోరిప్పకుండివలసిన అగత్యం లేదు సమయం ఆసన్నమయినదని సర్వోదయ నాయకుడు జయప్రకాశ్‌నారాయణ్ సిన్హా పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ పౌరకమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పసంగిస్తూ ప్రస్తుత ప్రభుత్వాన్ని మార్చడానికి ఉద్యమాన్ని వారంలో చవలసినదిగా ఆయన కోరారు విధాన సభను రద్దుచేసి కొత్తగా ఎన్నికల ఆధిపత్యంలో ప్రభుత్వాలు ఎన్నికవుతాయని గ్యారంటీ ఇవ్వలేక పోయామని కొత్తగా అసెంబ్లీకి ఎన్నికయ్యే వారి మనస్సులోభయం ఉండి సరిగా వ్యవహరిస్తారని చెప్పవచ్చని ఆయన అన్నారు.

ఆందోళన పోస్తున్నట్టుగా ఉండరాదని శాంతియుతంగా ఉండాలని శ్రీజయప్రకాశ్ నారాయణ్ అన్నారు ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిపే అవకాశాలు ఉన్నాయని పోలీస్ బూతులు స్వార్థికులు పనిచేస్తాయని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ స్వీయ పతిత

పి.సి.సి. అధ్యక్షుని సభలో అల్లరి

కాకినాడ జూలై 7 (పిటిఐ)

సెంట్రల్ సర్కార్ పట్టణ దుంపకు సంబంధించి ఎన్నికలు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులకు కాంగ్రెస్ మధ్యతరగతి వివయమై కాంగ్రెస్ కార్యకర్తలు పి సి సి అధ్యక్షుని మధ్య వివాదం తలెత్తడంతో నిన్న ఇక్కడి టౌన్ హాలులో జరిగిన సమావేశాన్ని పి సి సి అధ్యక్షులు వీరమాచనేని వెంకటనారాయణ అర్ధాంతరంగా ముగించవలసి వచ్చింది.

పదేళ్ల కాంగ్రెస్ ఈ ఎన్నికలలో పి అభ్యర్థిని బలపరచలేదని తొలత అంగీకరించిన శ్రీ వెంకటనారాయణ తమ వ్యక్తిగతంగా శ్రీ జగదీశ్వరరావును బలపరుస్తున్నట్టు అంగీకరించారు దీనిపై సభలో ఒకవేళ వారు పి సి సి. అధ్యక్షునితో వాదనకు దిగి వ్యక్తిగత హోదాలో నైనా పి సి సి అధ్యక్షులు ఎవరిని బలపరచరాదని ముఖ్యమంత్రి వెంగళరావు మరో అభ్యర్థి శ్రీ బుల్లయ్య (రాజమండ్రి)ను బలపరుస్తున్నారని అన్నారు.

ముఖ్యమంత్రి ఈ ఎన్నికలలో ఎవరినీ బలపరచలేదని పదేళ్ల కాంగ్రెస్ ఎవరినీ నిలబెట్టలేదని అనటం సభను అర్థాంతరంగా ముగించారు

పశ్చిమ జపాన్‌లో తుపాను బీభత్సం

టోక్యో, జూలై 7 (రాయిటర్)

జపాన్ పశ్చిమ తీరంలో తుపానువల్ల అధిక వర్షాలవల్ల 48 మంది మరణించారు గాయపడినవారు 88 ఇళ్ళు ధ్వంసమయాయి 20వేల ఇళ్ళు జలమయమైనాయి.

వేదాంత పర్గాలలో తీవ్ర అసంతృప్తి

'స్థానిక'పద నిర్వచనంపై రాఘవాచారి వ్యాఖ్య

హైదరాబాద్ జూలై 7

వివాద రహితులో ఉపాధ్యాయ నియోజకవర్గం సభ్యుడు శ్రీ వి.పి. రామాచారి, స్థానిక అభ్యర్థి నిర్వచనానికి సంబంధించిన కాన్వర్షతి ఆర్డినెన్సు సరకు సమర్పించే టప్పుడు ముఖ్యమంత్రి వ్యక్తపరచిన భావాలను హర్షిస్తూ విద్యాసంస్థలలో ప్రవేశం విషయంలో, నివాస గడువును నామవాత్రంగా నాలుగు సంవత్సరాలకు తగ్గించడము తదను చిన్నబరచడంగా తెలంగాణా ప్రజలు భావించి నొచ్చుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

గత కొంతకాలంగా తాము కలగనుకొన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఎన్ జి వోలతో సహా మేధావి వర్గం ఈ నిర్వచనంపట్ల తీవ్రసంతృప్తిని వ్యక్తంచేసారని శ్రీ రామాచారి పేర్కొన్నారు హైదరాబాద్ నగరం రాష్ట్ర రాజధాని అనడంలో సందేహంలేదు ఐతే విద్యా పరంగా, సాంస్కృతికంగా, సాంకేతికంగా రాజకీయ కేంద్రంగాకూడా తెలంగాణా అంతర్భాగమైన ఒక్కటే పెద్ద నగరమన్న విషయం గ్రామీణ ప్రాంతాలకు కనీసం, కాకతీయ విశ్వవిద్యాలయాన్ని పరిపాలించి, పట్టాలను ఒక్క తెలంగాణా వారికే పరిమితం చేసి ఉండేదైనా కొంత బాగుండేదని అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి తెలంగాణాలో అన్నివర్గాల ప్రజలకు వివయాన్ని వివరంగా చెప్పి సభ్యుడు సంబంధించినంత వరకు తాను న్యాయమైన హక్కులను కాపాడతామనే హామీ ఇవ్వాలని శ్రీ రామచారి సూచించారు.

రాష్ట్రపతిగా అహమద్ ఏకగ్రీవ ఎన్నికకు కృషి

జనసంఘ్ సభ్యుల సమర్థనకై యత్నిస్తున్నట్టు కాంగ్రెస్ అధ్యక్షుని ఒప్పుకోలు

న్యూఢిల్లీ జూలై 7 పి.టి.ఐ.

రాష్ట్రపతిపదవికి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి శ్రీ వకుద్దీన్ అలీ అహమద్ నేడు తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని పత్రికా గోష్ఠి ద్వారా ప్రారంభిస్తూ అని పార్టీల పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను తనతో సహకరించవలసినదిగా కోరారు

శ్రీ అహమద్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ డి శర్మ గృహంలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతున్నప్పుడు శ్రీ శర్మతోసహా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌కూడా ఉన్నారు.

పత్రికా విలేకరులగోష్ఠి ఏర్పాటుచేసిన హోటు తిరుపతి వేంకటేశ్వరస్వామి ఫొటో ఒకటి పెటారు

తాను పోటీచేస్తున్న పదవి చాలాఉన్నతమైనది కాబట్టి పతిసభ్యుని వ్యక్తిగతంగా కలుసుకుంటున్నానని శ్రీఅహమద్ చెప్పారు

జనసంఘంవంటి "మతోన్మాద" పార్టీతో పోటీలు కలపుతున్నారని శ్రీనిజలింగప్పపై పేరు శ్రీ జగజీవన్‌రామ్ 1969 ఆగస్టు 11న ఆరోపణ చేశారు. రెండురోజుల క్రితం శ్రీ కె రఘురామయ్య, శ్రీ ఓం మెహతా జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయిని కలుసుకొని మీ అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా కోరారు జనసంఘం విషయంలో మీ వైఖరి మారినదా? అని ఒక విలేకరి ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు శ్రీ అహమద్ మందహాసం చేస్తూ నామట్టుకునేను పతిసభ్యుడినీ వ్యక్తిగతంగా అడుగుతున్నానని పార్టీలనుకాదని జవాబు చెప్పారు.

ప్రతిపక్షాలు అభ్యర్థినికలబెట్టలేదు కాబట్టి వ్యక్తిగతంగా ఇతర పార్టీల సభ్యుల సహకారం కోరడం ఉపయోగకరమని అని శ్రీ శర్మ అన్నారు.

ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెడితే తాను వారి దగ్గరికి వెళ్ళనని ఆయన అన్నారు. అప్పుడు మంత్రులు తన సమ్మతితోనే శ్రీ వాజపేయిని కలుసుకున్నారని డాక్టర్ శర్మ అన్నారు.

జనసంఘం పార్టీ పతికూలంగా శ్రీ అహమద్‌కు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నదని ఒక విలేకరి చెప్పగా దీనికి శ్రీ అహమద్ జనసంఘంతో శ్రీ నిజలింగప్ప కలవడాన్ని విమర్శించడం సబబేకదా అని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

జనసంఘ ఆరోపణలు అల్పమైనవి నిరాధారమైనవి అని శ్రీ శర్మ అన్నారు.

పోటీ లేకుండా ఎన్నిక కాగల అవకాశాలున్నాయా అని ప్రశ్నించగా నేను ఆశావహంగా ఉన్నానని శ్రీ శర్మ అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గల 62.8 శాతం వోట్లకంటే 1శాతం అధికవోట్లు శ్రీ అహమద్‌కు లభించగలవని శ్రీ ఓమ్ మెహతా అన్నారు. అయినా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో సహకరించమని అభ్యర్థి అన్ని పార్టీల సమర్థన ఉండాలని కోరుతున్నామని ఆయన అన్నారు.

గత ఎన్నికలలో వచ్చినట్టు ఈ సారి కూడా అంతరాత్మ ప్రకారం రాగలదా అని ప్రశ్నించగా లేదన్నారు.

జీతాల మొత్తాలు ప్రస్తుతంకన్నా తగ్గవు

ఏ రంగంలోనూ ఎ తరహాకు చెందిన ఉద్యోగికి ఈ పథకం అనువర్తింపు ప్రస్తుతం లభిస్తున్న జీతాల మొత్తాలను తగించేదిగా ఉండదు ఇకపై అనువర్తింపజేసే అదనపు కరువు భత్యంలో 50 శాతం డబ్బుగా జీతంతోపాటు లభిస్తూ మిగతా 50 శాతం "నిర్బంధ డిపాజిట్"గా వారి

(మిగతా 2వ పేజీలో)

అణుసాధనం పరీక్షపై ఇతోధిక అవగాహన

జెనీవాలో వివిధ దేశాల ప్రతినిధులను కలసుకొని వచ్చిన స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ జూలై 7 (పిటిఐ)

శాంతియుతాలతో అణుశక్తి సాధనపై పాటవ పరీక్ష నిర్వహించడంలో భారతదేశ విధానంపట పపంచదేశాలలో అవగాహన పెంపొందుతున్నదనీ, తొలుత కొంత కటువుగా వ్యాఖ్యానించిన రెండు మూడు దేశాలు కూడా ఇప్పుడు మెత్తపడ్డాయని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు చెప్పారు

జెనీవానుండి తిరిగి వచ్చిన వెంటనే శ్రీ స్వరణ్‌సింగ్ విలేకరులతో మాటాడుతూ పెంపొందిన అవగాహన ఆయా దేశాల ప్రతినిధులను కలసుకున్నారు.

భారతదేశంవంటి వర్ధమానదేశం అణుశక్తి, విజ్ఞానంలో ప్రావీణ్యం సంపాదించినందుకు ముఖ్యంగా వర్ధమాన దేశాల అనుమానం తగ్గడమే కాక, గర్వపడుతున్నాయని కూడా శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్డెమ్ శ్రీ స్వరణ్‌సింగ్ జెనీవాలో రెండుపర్యాయాలు కలసుకుని, చర్చలు జరిపారు. భారతదేశం నిర్వహించిన అణుశక్తి సాధనం పరీక్షపై డాక్టర్ వాల్డెమ్ వైఖరి ఎల్లున్నదని పశ్నించగా, భారతదేశ విధానాన్ని ఆయన అవగాహన చేసుకున్నారనీ ఆయన వ్యతిరేకాభిప్రాయం కలిగిఉన్నట్టు తనకు వ్యక్తంకాలేదనీ విదేశాంగమంత్రి జవాబు చెప్పారు

పశ్చిమాసియాలో పరిస్థితి, భారతదేశ ఉపఖండంలో సమస్యలు, అర్థిక పథకాల అమలుకు కృషిగురించి కూడా వారిద్దరు చర్చలు జరిపారు.

భారతదేశం శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తి సాధనం పరీక్ష నిర్వహించిన విషయం సహజంగా పస్తావనకువచ్చినదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

ఐక్యరాజ్యసమితి అధ్యర్యంలోని అర్థిక సాంఘిక విషయాల సంఘ సమావేశాలకు శ్రీ స్వరణ్‌సింగ్ హాజరైనారు. ఈ సమావేశాల పాక్షిక లక్ష్యం జిటివేం జరిగిన సమితి ప్రత్యేక సమావేశంలో ఆమోదించిన కార్యక్రమానికి కార్యాచరణ రూపం ఇవ్వడమేనని చెప్పారు

కార్యక్రమం సూచనలు, వివరాలు అధ్య

కొత్తపార్టీ ఏర్పాటుపై తారకేశ్వరితో మాట్లాడ లేదని కామరాజ్ వివరణ

మద్రాసు, జూలై 7 (పి టి ఐ)

కొత్తపార్టీ ఏర్పాటు విషయమై శ్రీ అయ్యపాత్రను కలసి మాట్లాడవలసిందిగా తాను శ్రీమతి తారకేశ్వరీసిన్హాకు చెప్పినట్టు వెలువడిన వార్తలను వ్యవస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ నిన్న ఖండించారు "ఇందులో నిజంలేదు. నేను శ్రీ మతి సిన్హాతో అసలు ఇటువంటిదేమీ చర్చించనే లేదు" అని ఆయన వివరించారు.

రామన్నపల్లి హరిజనులకు ఇళ్ల స్థలాలకై ఆదేశాలు

సవర్ణ రైతుల ఆక్రమణలోని సేద్యపు భూముల పంపిణీకి మంత్రి హామీ

కడప జూలై 7 (పి టి ఐ)

రామన్నపల్లి గ్రామంలో ఈ నెల 4న జరిగిన సంఘటనలో ఇళ్ల కోల్పోయిన హరిజనులకు ప్రత్యామ్నాయంగా నివేశన స్థలాలు కల్పించవలసిందిగా జిల్లా కలెక్టరును ఆదేశించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడి పత్రికల వారితో చెప్పారు.

సవర్ణ రైతుల ఈనెల 4న వందమంది హరిజన గృహాలపై దాడి జరిపి వాటికి నిప్పుపెట్టిన విషయం పాఠకులకు తెలుసు

పరిస్థితిని స్వయంగా అంచనా వేయడానికై శ్రీ శ్రీరామమూర్తి నిన్న రామన్నపల్లెకు వెళ్ళారు.

అనువైన ఇళ్ల స్థలాల సేకరణకొరకు అవసరమైతే యాభైవేల రూపాయల దాకా ఖర్చుచేయడానికై జిల్లా కలెక్టరుకు అనుమతి నిచ్చినట్టు ఆయన చెప్పారు.

ఈ హరిజనులకు శాశ్వతప్రాతిపదికపై కింద ఒక సారి పదవేలు, మరో సారి మూడు వేల రూపాయలు అందజేసినట్టు మంత్రి తెలిపారు. యాభై ఐస్తాల మొక్కజొన్న ఆరు ఐస్తాల నియ్యం నలభై పీపాల నూనె కూడా వీరికి సరఫరా చేసారని ఆయన అన్నారు.

వీరు ఇళ్ల కిట్టుకోవడానికి అవసరమైన కలపను అటవీశాఖ వారు ఉచితంగా ఇస్తారు. ఐదారు భూములు సాగుచేస్తున్న హరిజనులందరికీ వెంటనే అవసరమైన సహాయం లభిస్తుంది సవర్ణరైతులు ఆక్రమించుకొన్న 200 ఎకరాల సేద్యపు భూమిని అర్హులైన హరిజనులకు పంపిణీ చేస్తారని మంత్రి వివరించారు.

18 మంది నిందితుల అరెస్టు

ఈనెల 4న హరిజన గృహదహనాలకు కారకులయిన 88 మందిలో 18 మందిని నిర్బంధించినట్టు కడప పోలీసు సూపరింటెండెంటు శ్రీ జానకిరామ్ చెప్పారు.

కెమ్మూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకత

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, జూలై 7

రాష్ట్ర పభుత్వం రాష్ట్ర స్థాయిలో పౌరసరఫరాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని కేంద్ర ఆహార కార్పొరేషన్ (ఎఫ్ సి ఐ) ఉద్యోగ సంఘాల పతినిధులు నేడు వ్యతిరేకించారు.

కేంద్ర ఆహార కార్పొరేషన్ సాధించిన విజయాలను పేర్కొంటూ, వాటికి దాకలాగా సిబ్బంది సంఘాల పతినిధుల సంఖ్యా వివరాలనుకూడా పకటించారు యావదేశానికి సేవచేయగల సంస్థ ఆహార కార్పొరేషన్ ఒక్కటేనని ఎఫ్.సి.ఐ సిబ్బంది నాయకులు నేడు ఇక్కడ ఒక పతికాగోష్ఠిలో అన్నారు.

ఎఫ్ సి. ఐ ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయిస్ యూనియన్ పాంతీయ కార్యదర్శి శ్రీ నయీమ్‌ఉల్లా, ఎఫ్ సి. ఐ. ఎంప్లాయిస్ యూనియన్ (హైదరాబాద్) కార్యదర్శి శ్రీ కె మురళీ ప్రసాద్ సిబ్బంది తరపున పతికాగోష్ఠిలో మాట్లాడారు.

తగిన సాంకేతిక పరిజ్ఞానం, పరిపాలనా యంత్రాంగం వుంటే, దేశంలో ఎక్కడైనా ఆహార కొరత ఏర్పడగలిగితే ఆ కొరతను తీర్చగలిగే కేంద్రీకృత ఆహార కార్పొరేషన్ యావదేశానికీ సేవచేయగల సంస్థ ఆహార కార్పొరేషన్ పేర్కొన్నారు

దేశం అంతటికీ "అన్నపూర్ణ"అవతరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయగలిగిన స్థితిలో ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాలలో ఆహార కొరత అనుభవించినదనీ. తుపానుల దెబ్బతిన్నప్పుడు ఆహార కార్పొరేషన్ నుండి సహాయం కోసం ఎదురు చూసినదనీ సిబ్బంది నాయకులు అన్నారు

ఆహార కార్పొరేషన్ పతిరంగంలోనూ సహాయం చేస్తున్నప్పుడు దానికి పోటీగా పౌర సంబంధాల కార్పొరేషన్ అనే సంస్థను నెలకొల్పడం సమంజసమా అని వారు పశ్నించారు

తొమ్మగోలు దరకూ, అమ్మకందరకూ మధ్య వ్యత్యాసాన్ని గుర్తించిన చిమర్శను పసావించి ఇంత పెద్ద ఎత్తున జరిగే లావాదేవీలలో వాటా, గిడంగి జరుపుట మొదలైన అనేక అక్రమాలు అనివార్యమనీ, అంతేగాక, ఈ వ్యత్యాసంలో అధికభాగం పరిపాలనా సంబంధమైన సర్దుబాటు యాపదేశంగా పక్కదారి పడుతున్నదని. ఈ రూపేణా రాష్ట్ర పభుత్వానికి ఎఫ్ సి ఐ 7 కోట్ల రూపాయలు చెల్లించవలసినదనీ సిబ్బంది నాయకులు పేర్కొన్నారు

పోటీ సంస్థ ఏర్పడితే ఎఫ్.సి.ఐ. సిబ్బందిని తగ్గించే ప్రమాదం వుందని వారు ఆందోళన వ్యక్తంచేసారు.

పైబిసైట్ ఫ్రంట్ నూతన ధోరణికి పార్టీ సభ్యుల మద్దతు

శ్రీనగర్, జూలై 7 పి టి ఐ)

కాశ్మీర్ సమస్యపై జనాభాక్యసేకరణలో అధిగమించిన పిల్లలేని చిక్కుముడిపక్షంలో ప్రజాభిమతం తెలుసుకోవడానికి ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి చూడాలనే మీర్జా అఫ్జల్‌బేగ్ వాదనకు ప్లెబిసైట్ ఫ్రంట్ వార్షిక మహాసభలో దాదాపు ఏకగ్రీవమద్దతు లభించింది.

పార్టీ మహాసభలో రెండవనాడు అధ్యక్షుడు మీర్జాఅఫ్జల్‌బేగ్ పసంగాన్ని రెండు గంటలసేపు కర్చించారు. కేంద్రపభుత్వం షేక్ అబ్దుల్లా మధ్య జరుగుతున్న చర్చల ద్వారా ఈ సమస్య పరిష్కారాన్ని కనుగొనాలనే వాదనను కూడా ఈ మహాసభ సమర్థించింది. ఈ కొత్త విధాన పై పార్టీ పతినిధులు 15 వందల మంది జరిపిన రహస్య కర్చలలో ఒకవర్గం ప్లెబిసైట్ ద్వారానే ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలనే పాత విధానాన్ని సమర్థించింది.

మీర్జాఅఫ్జల్‌బేగ్ తొలత మాటాడుతూ తమ ప్రసంగాన్ని సభ్యులు చర్చించి ఆమోదించాలని కోరారు. మీర్జా అఫ్జల్‌బేగ్ తమ కొత్త విధానాన్ని వివరించి దానికి పలు మార్పులు చర్చలో జోక్యం కల్పించుకొన వలసివచ్చింది. కొందరు సభ్యులు తమ సూచనలను సమావేశం ఆమోదించాలని పట్టుపట్టారని తెలుస్తున్నది.

పతినిధుల సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పెబిసైట్ ఫ్రంట్ పతినిధి అధ్యక్ష పసంగాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని తెలిపారు పతినిధుల సమావేశం ఒక వైపు జరుగుతుండగా సభాస్థలికి అరకిలోమీటరు దూరంలో విద్యార్థులు నిరసన ప్రదర్శనలు జరిపారు. షేక్ అబ్దుల్లాకేంద్ర పభుత్వంతో జరుపుతున్న చర్చలను వారు విమర్శించారు. కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించడానికి చర్చలు జరిపే హక్కు షేక్ అబ్దుల్లాకు లేదనే అభిప్రాయం అవామీ కార్యాచరణ కమిటీ వాదనను బలపరుస్తూ వారు నినాదాలు చేశారు.

పతినిధుల సభ జమ్మూ కాశ్మీర్‌లో ఐదేళ్ల అమలు జరిపిన భూ సంస్కరణల శాసనంలోని కొన్ని అంశాలను నిలుపుదల చేయాలని తీర్మానం చేసింది

భారత పభుత్వము షేక్ అబ్దుల్లా మధ్య కాశ్మీర్ సమస్యపై ఒక అంగీకారానికి వచ్చేముందు పాకిస్తాన్ అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని పెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జాఅఫ్జల్‌బేగ్ అభిప్రాయపడుతున్నారు.

షేక్ అబ్దుల్లా భారత పభుత్వం మధ్య తుదిరీతి ఒప్పందాన్ని జమ్మూ కాశ్మీర్ ప్రజలలో అధిక సంఖ్యాకులకు ఆమోదయోగ్యం ఉండాలని ఆయన అభిప్రాయపడినారు.

(మిగతా 2వ పేజీలో)

21న తెలంగాణ హక్కుల రక్షణ కమిటీ సదస్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 7

ఆంధ్ర అంశాల పరిరక్షణ ఆందోళనలు తెలంగాణ ప్రయోజనాల రక్షణకు సామాజిక అభ్యర్థి నిర్వహణాన్ని అనుసరించి తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటానికి ఈనెల 21న తెలంగాణ హక్కుల రక్షణ కమిటి మొదటి సదస్సు జరుగుతుందని కమిటి అధ్యక్షులు సి. ప్రేమ్ ఆనంద్ తెలిపారు.

21న జరిగే ఈ సదస్సు తెలంగాణ ప్రజలు విద్యార్థుల ప్రయోజనాల రక్షణకు అనుసరించవలసిన తగిన ఎత్తుగడలను అలోచిస్తుందని నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రేమ్‌ఆనంద్ తెలిపారు. ఈ సదస్సు ఇసామియాబజారులోని మేహరాజ్ మెమోరియల్ కాంగ్రెస్ హాల్‌లో జరుగుతుంది సదస్సు ప్రారంభంలో తెలంగాణపట్టాన్ని ఆవిష్కరిస్తారు. తెలంగాణ సేవకు అంకితమైన కార్యకర్తలు ప్రముఖులు దీనిలో పాల్గొంటారు.

తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర వాంఛను సాధించడానికి కృషిచేసే కొత్త నాయకత్వాన్ని రూపొందించడానికి ఈ సదస్సు తగు అవకాశాలను సృష్టించగలదు

పాత నాయకత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పూర్తిగా నెరవేర్చడానికి తగిన విధంగా లేనందున వారిని పదలివేయడానికి తెలంగాణ హక్కుల రక్షణ కమిటి సంకల్పించినదని ప్రేమ్ ఆనంద్ తెలిపారు. ఈ కమిటీ ఏరాజకీయ పార్టీలు లేక గ్రూపులతో సంబంధం పెట్టుకోక ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధికి కృషిచేసే వారితో సంబంధాలు పెట్టుకుంటుందని ఆయన అన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పూర్తి చేయడానికి ఈప్రాంతంపార్లమెంటుసభ్యుల శాసన సభ్యులు. జిలాపరిషత్ చైర్మెన్ సమితి అధ్యక్షులు ఇప్పటికైనా కృషిచేయాలని ఇదివారికి తుది అవకాశమని ఈకమిటి చైర్మెన్ తెలిపారు.

స్థానిక అభ్యర్థికి ఇచ్చిన నిర్వహణాన్ని ఈకమిటి ఖండించింది. తెలంగాణ విద్యార్థులకు ఇదిఆమోదయోగ్యంగాలేదని, దొంగ మార్కు సర్టిఫికెటను సులభంగా సంపాదించుకోగలిగినప్పుడు ఈనాలుగు సంవత్సరాల పరిమితి కేవలం కన్నీటితుడుపని ప్రేమ్‌ఆనంద్ అన్నారు.

ఆంధ్ర ప్రాంత శాసన సభ్యులకు ఈ కమిటి వాసిన లేఖను పత్రికా ప్రతినిధులకు ప్రేమ్‌ఆనంద్ అందజేశారు. విధాన సభలో మూడింట రెండువంతుల సంఖ్యాధిక్యత కావున రాష్ట్ర విభజనను ముక్తకంఠంతో కోరాలని తెలంగాణ శాసన సభ్యులుకూడా వారిని అనుసరించగలరని ఈకమిటి అలేఖలో సూచించినది.

శాసన సభ్యులు పూర్తి రాష్ట్రానికి వారు ప్రాతినిధ్యం వహిస్తున్నా ఒక్క ఆంధ్రప్రాంత శాసనసభ్యుడుకూడా తెలంగాణకు న్యాయం జరగాలని కోరలేదని ఈ కమిటి అలేఖలో అభిప్రాయపడినది

సిటీసివిల్‌కోర్టు న్యాయవాదుల సంఘం కోశాధికారి తెలంగాణ హక్కుల రక్షణ కమిటి కార్యవర సభ్యుడైన సాయి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలంగాణ ప్రజల కోర్కెను ప్రధాని అంగీకరించాలని కోరారు. పబ్లిక్ పాయిన్ట్ మన్నించాలని పిక్కిం చోగ్యాల్‌కు ఆమె సలహా ఇచ్చినప్పుడు తమదేశం విషయంలోకూడా ఆమె అట్టి విధానాన్నే ఎందుకు అనుసరించరాదని ఆయన ప్రశ్నించారు.

డాక్టర్ల పలసవల్ల దేశానికి కలిగే ఆర్థిక నష్టాల వివరణ

న్యూఢిల్లీ జూలై 7 (పి.టి.ఐ)

మన దేశంలో కడుపుకాని వైద్య శాస్త్రంలో పట్టభద్రులైన వ్యక్తి అమెరికాకు వలసపోతే మన దేశానికి కలిగే నష్టం 8,30,000 రూపాయలు కాగా, అమెరికాకు కలిగే లాభం 51 లక్షల 75 వేల రూపాయలు

ఒక్కొక్క డాక్టరు మన దేశం నుండి వెళ్లిపోయి, అమెరికాలో నివాసం ఏర్పరచుకోవడం వల్ల పై మేరకు మన దేశం మరింత పేద దేశమౌతున్నది. అమెరికా మరింత సంపన్నమవుతున్నది

1970 సంవత్సరంలో మన దేశంనుండి 3141 మంది డాక్టర్లు, శాస్త్రజ్ఞులు వలస పోయినారు. ఆ విధంగా అమెరికాకుఒక్క సంవత్సరంలో 656 కోట్ల రూపాయల మేరకు లాభం చేకూర్చారు

ఐక్యరాజ్య సమితి వాణిజ్య, అభివృద్ధి విషయాలసంస్థ ప్రకటించిన ఒకపత్రంలో ఈ విషయాలు పేర్కొన్నారు.

1970లో వివిధ వర్ధమాన దేశాలనుండి 11,286 మంది డాక్టర్లు శాస్త్రజ్ఞులు అమెరికాకు వలసపోయారని ఈ పత్రంలో పేర్కొన్నారు. ఇలా వలస వచ్చినవారి వల్ల అమెరికాకు అదనంగా కలిగిన లాభం 2775 కోట్ల రూపాయలు.

రాయలసీమకు కృష్ణా జలాలివ్వాలి అభ్యర్థన

న్యూఢిల్లీ జూలై 7 (పి.టి.ఐ)

శ్రీశైలం జల విద్యుత్ పథకానికి బహుళార్థ సాధక పథకంగా మార్చనెల్లూరు గుంటూరు సీమ జిల్లాలకు చెందిన దుర్భిక్ష ప్రాంతాలకు కృష్ణానది జలాలను సరఫరా చేయవలసిందిగా జిల్లాల పరిషత్ చైర్మెన్ చెందిన పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని అభ్యర్థించారు.

అధిక ధరల సమస్యపై నేడు విద్యార్థుల సదస్సు

హైదరాబాద్, జూలై 7

బస్సుఛార్జీల హెచ్చింపు, నోటుబుక్స్ ధరల పెరుగుదల మొదలగు సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను గురించి నిర్ణయాలు గైకొనడానికి సోమవారంనాడు హైదరాబాద్ వై. ఎం. సి. ఏ. హాలులో ఉదయం 11గంటలకు విద్యార్థి ఫెడరేషన్ యువజన ఫెడరేషన్ ఆధ్వర్యాన సదస్సు జరుగుతుందని విద్యార్థి ఫెడరేషన్ నగర శాఖ కార్యదర్శి శ్రీ రాజేందర్ తెలియజేసారు.

అధిక ఫీజులు, డొనేషన్లు, స్టేషనరీ వస్తువుల ధరలూ, మొదలగు అనేక సమస్యలతో విద్యార్థులూ, అధిక ధరలు, నిరుద్యోగం, పన్నుల భారం మొదలగు సమస్యలతో ప్రజానీకము బాధపడుతున్న సమయంలో, ఈ మధ్యనే ప్రభుత్వం పెంచిన బస్సుఛార్జీలు మూలిగే నక్కపై తాటిపండులా ప్రజలను ఇంకా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

ఒక విద్యార్థి తన కాలేజీఫీజుకంటే దాదాపు రెట్టింపు బస్సుఛార్జీలకే ఖర్చు చేయవలసి ఉంటుంది. వారికి ఇచ్చే బస్ పాసుకు కూడా ఎక్కువగానే ఛార్జీ చేస్తారు విద్యార్థి తన స్కూలుకేకాక, అనేక పనుల మీద బస్సు ఎక్కుతాడు. వారికి పాసులు చెల్లవు. బస్సురేట్లు పెంపు విద్యార్థులకేకాక వారి తల్లిదండ్రులను కూడా ఇబ్బందిపెడుతుంది. 1972లో బస్సురేట్లు పెంచి, తక్కువ రేటుకే పాసులు ఇస్తామని, ఇవ్వకుండా మోసగించిన సంగతిని గుర్తించుకోవాలి. కాబట్టి బస్సుపాసులు అవేది ఉత్తర్వులు.

ఇవి చాలవన్నట్లు పెరిగిన స్టేషనరీవస్తువుల ధరలు విద్యార్థులను ఇంకా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గత సంవత్సరం 200 పేజీలనోటు బుక్కు ఒకరూపాయి కాగా, ఇప్పుడు రూపాయి 60పైసలకు పెరిగింది. తెల్లపేపర్లు నూటికి ఒక రూపాయి 50పైసలు ఉండగా, ఇప్పుడు అది మూడు రూపాయలు అయింది. చిల్లర వర్తకులు దగ్గరయితే నాలుగురూపాయలకు బ్లాకులో కొనాలి. ఈ విధంగా రెట్టింపుగా పెరిగిన ధరలు, డొనేషను, అధిక ఫీజులతో సతమతమౌతున్న విద్యార్థిని, బస్సు రేటు, పెంచడం ద్వారా, తన కడుపును కొనసాగించలేనిస్థితిని ప్రభుత్వం కల్పించింది.

కాబట్టి బస్సురేట్లు, స్టేషనరీ వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా జరిగే ఈ విద్యార్థి, యువజన సదస్సులో విద్యార్థులూ, యువకులూ, ప్రజలూ అధిక సంఖ్యలో పాలొని, దీనిని విజయవంతము చేయాలని శ్రీ రాజేందర్ ఒక ప్రకటనలో కోరారు.

క్రీడా భూమి

కొలంబో వ్యాయామ క్రీడలలో కొత్త రికార్డులు

కొలంబో, జూలై 7 (పి.టి.ఐ)

ఇండియా శ్రీలంక వ్యాయామ క్రీడోత్సవాలలో ఇండియాకు చెందినజగ్‌రాజ్ సింగ్, అనసూయాబాయి నిన్న రెండు కొత్త రికార్డులను నెలకొల్పారు.

జగరాజ్ 56 అడుగుల రెండున్నర అంగుళాలదూరం "షాట్ విసిరి రికార్డు నెలకొల్పారు.

అనసూయ 124 అడుగుల 6 అంగుళాలదూరం డిస్కస్" విసిరారు

శ్రీలంక క్రీడాకారులు మరో రెండు రికార్డులు నెలకొల్పారు.

పంచాంగం

సోమవారం, జూలై 8

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర ఆషాఢ కృష్ణ చవితి రాత్రి గం. 8-41 నిం॥ వరకుతదుపరి పంచమి ధనిష్ఠ సాయంత్రం గం 7-16 నిం॥లవరకు తర్వాత శతభిషం వర్జ్యం రాత్రి గం. 8-18 నిం॥ల నుండి గం. 5.08 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉద్యోగము కొత్త వ్యాపారముల పారంభమునకు, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు స్త్రీలకు సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ శుభము. కాదు.

వ్యాపారరంగం:- నిండి బంగారములు సాధులు పేర్ల ధర తగును. నూనెలు నూనెగింజలు, పత్తి, జనపనార యితరతృణములు నుండును.

రేపు బి. ఎన్. రెడ్డి అభినందనసభ

హైదరాబాద్, జూలై 7

విఖ్యాత చలనచిత్ర నిర్మాత దర్శకుడు డాక్టర్ బి. ఎన్. రెడ్డికి నేటి ఉదయం హైదరాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్ సినీగోయర్స్ అసోసియేషన్, ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్‌వారు, సన్మానసంఘంవారు ఘనంగా స్వాగతం చెప్పారు. చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను పద్మభూషన్ అవార్డును ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌ను పొందిన డాక్టర్ రెడ్డికి వివిధ సాంస్కృతిక సంస్థలు సన్మానాన్ని ఏర్పాటు చేస్తున్నాయి.

మంగళవారం ఉదయం 9గంటలకు శాంతి థియేటర్‌లో పై సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేసే అభినందనసభకు ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగిస్తారు. వివిధ సంస్థలు డాక్టర్ రెడ్డిని పుష్పమాలాలంకృతుని చేసి మెమెంటోలను అందచేస్తాయి 1987లో డాక్టర్ బి ఎన్. రెడ్డి నిర్మించిన బాహుని చిత్రం "మందేమాతరాన్ని" ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు. అదేరోజు సాయంత్రం ప్యాలెస్‌కర్లలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ ప్రస్తుత స్థితిగతులపైజరిగే గోష్ఠిలో డాక్టర్ రెడ్డి మాడరేటర్‌గా వ్యవహరిస్తారు.

బోధ్‌లో బంజారా హాస్టల్‌కై అభ్యర్థన

హైదరాబాద్, జూలై 7

బంజారా విద్యార్థుల సంఖ్య ఎక్కువగాఉన్న బోధ్‌లోబంజారాలకై ప్రత్యేకంగా హాస్టల్ నెలకొల్పాలని ఆదిలాబాద్ జిల్లా బంజారా సంఘాధ్యక్షుడు శ్రీరూపబంద్ బాదవ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

బోధ్‌తాలూకాలో పశుసంపదవిపరీతంగా ఉన్నది కాబట్టి బోధ్‌లోఒకపాడికేంద్రాన్ని నెలకొల్పాలనీ పాలశీతలీకరణ కేంద్రాన్ని కూడా నెలకొల్పాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

ప్రముఖ నిర్మాత-దర్శకుడు డాక్టర్ బి. ఎన్. రెడ్డి మద్రాసునుండి హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో విమానాశ్రయంవద్ద ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆయనకు స్వాగతమిచ్చిన శ్రీ కె. వెంకటేశ్వరరావు, శ్రీ జె. సంజీవరావు, సినిగోయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి కిషన్‌గార్లతో డాక్టర్ బి. ఎన్. రెడ్డి

ఫక్రుద్దీన్ అహ్మద్‌పట్ల సర్వత్రా సుహృద్భావం

కేంద్ర మంత్రి రఘురామయ్య ప్రకటన: నగరంలో ఘనంగా స్వాగతంఇవ్వడానికి ఏర్పాట్లు

హైదరాబాద్, జూలై 7 (పి.టి.ఐ)

ఫకృద్దీన్ అలీ అహ్మద్‌పై సర్వత్రా సుహృద్భావం కనిపిస్తున్నదని రాష్ట్రపతి ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన ఎంపికపై అంతా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్య తెలిపారు.

రాష్ట్రపతిఎన్నిక సందర్భంగాకాంగ్రెస్ అభ్యర్థికి పరారం చేసే నిమిత్తం ఏర్పరచిన సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీ రఘురామయ్య మద్రాస్‌లో వివిధ ప్రతిపక్షాల నాయకులతో చర్చలు జరిపిన తర్వాత నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఫకృద్దీన్ అలీఅహ్మద్ తరపున తాము ఎన్నికల ప్రచారఉద్యమాన్ని రేపు ఇక్కడ ప్రారంభిస్తున్నామని, ఇక్కడి పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులతో కలసి మాట్లాడిన పిమ్మట 9వ తేదీన ఢిల్లీకి బయలుదేరుతున్నామని తెలిపారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఫకృద్దీన్ అలీఅహ్మద్ రేపు ఇక్కడికి వస్తున్నారు ఆయనకు బహ్మాండంగా స్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు రేపు సాయంత్రం జూబ్లీ హాలులో స్వాగత సభ జరుగుతుంది.

ఇక్కడి పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులను కలుసుకున్న పిమ్మట ఫకృద్దీన్ అలీ అహ్మద్ 9వతేదీన భువనేశ్వర్ వెళ్లారు.

దేశంలో తుత్తునాగం ఉత్పత్తి హెచ్చింపు

న్యూఢిల్లీ, జూలై 7

ఉదయపూర్‌లోని ప్రభుత్వరంగ సంస్థ హిందుస్తాన్ తుత్తునాగం లిమిటెడ్ క్రమక్రమంగా పురోగతి సాధిస్తున్నది. 1966-68లో ఉత్పత్తిని పారంభించి అతిస్వల్ప కాలంలోనే గణనీయమైన పురోగతిని సాధించింది. రంగులు, రసాయనాలు, కేబుళ్లు, గొట్టాలు, మొదలగు రంగాలలోని పరిశ్రమలు అనేకం తమకు అవసరమైన లోహాలకొరకు ఈసంస్థపై ఆధారపడి ఉన్నాయి.

ప్రారంభంలో అనేక సంవత్సరాలు నష్టం వచ్చిన తరువాత, ఈ సంస్థ మొదటిసారిగా 1972-73వ సంవత్సరంలో 42 లక్షల 42వేల రూపాయల లాభాన్ని ఆర్జించింది. ఈ సంవత్సరంలో సంస్థ ఉత్పత్తుల మొత్తం విలువ 8కోట్ల 82లక్షల 18వేలు. ఇది ఈ సంస్థకు సంబంధించి ఒక మైలురాయి.

ఆ తరువాత సంవత్సరంలో కూడా ఈ ప్రగతి కొనసాగింది. 1973-74 లో కంపెనీ ఉత్పత్తి లక్ష్యంలో 91.27 శాతాన్ని సాధించింది. ఈ సంవత్సరంలో కంపెనీ 4,56,829 టన్నుల ఖనిజాన్ని ఉత్పత్తి చేసింది. ఇది అంతకు ముందు సంవత్సరం ఉత్పత్తి చేసిన 3,51,837 టన్నులకన్నా 29.69 శాతం ఎక్కువ 1973-74లో 25,075 టన్నుల తుత్తునాగం, 8,347 టన్నుల సీసం ఉత్పత్తి అయింది. 1972-73లో 18,616 టన్నుల తుత్తునాగం, 5,048టన్నుల సీసంఉత్పత్తి అయింది. అంటే, తుత్తునాగం ఉత్పత్తి 35.42శాతం సీసంఉత్పత్తి 65.52శాతం పెరిగింది

కొత్తపద్ధతులు

తుత్తునాగం ఖనిజాన్ని కరగించే పద్ధతి భారతదేశంలో క్రీ.శ. 1100లోనే ప్రారంభమైంది. అప్పుడు మేవార్‌ను పాలిస్తున్న రాణా లాఖ ఉదయపూర్ సమీపనగల జవార్ గ్రామంలో సీసం, తుత్తునాగం ఖనిజాల తవ్వకాన్ని, కరగించటాన్ని ప్రారంభించారు

యుద్ధాల కారణంగా ఖనిజాలను కరగించేపని అనేకసార్లు ఆగిపోయింది. క్రీ.శ. 1830నాటికి ఈ పనిని పూర్తిగా ఆపివేయవలసి వచ్చింది భూగర్భ విషయాల సర్వేశాఖ 1942లో జవారు గనుల తవ్వకాన్ని చేపట్టింది 1946లో మేవార్ ప్రభుత్వం ఈ గనులను కౌల పద్ధతిపై ఒక ప్రైవేట్ కంపెనీకి ఇచ్చింది. అయితే, ఈ కంపెనీ గనులను సమర్థవంతంగా నిర్వహించలేకపోయింది 1965లో భారత ప్రభుత్వం ఈ కంపెనీ స్వాధీనం చేసుకొని, ఆ తరువాత దాని నిర్వహణ బాధ్యతను హిందుస్తాన్ తుత్తునాగం లిమిటెడ్‌కు ఒప్పగించింది. దేశంలో తుత్తునాగానికి సంబంధించిన వివిధ విషయాలను గురించి శ్రద్ధ వహించి, నిర్వహించేందుకై ఈ సంస్థ 1966లో ఏర్పాటు చేయబడింది. ఆ తరువాత కర్మాగారాల నిర్మాణం పూర్తిఅయింది. 1968, జనవరిలో తుత్తునాగాన్ని కరగించే కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైంది.

ఈసంస్థ 11కోట్ల పెట్టుబడితో ప్రారంభమైంది. 1972-73లో పెట్టుబడి 28కోట్లకు పెరిగింది. ఈసంస్థలో మూడు ముఖ్యమైన విభాగాలు ఉన్నాయి. ఇవి ఉదయపూర్-అహ్మదాబాద్ రైలుమార్గంపై గల జవార్ గనులు, దన్‌బాద్ సమీపాన టుండూ వద్ద సీసం, వెండిఖనిజాలను కరగించే విభాగం, రాజస్థాన్‌లోని దేబారివద్ద తుత్తునాగం ఖనిజాన్ని కరగించే విభాగం.

విస్తరణపథకం

ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న సీసం తుత్తునాగం దేశ అవసరాలకు సరిపడినంతగా లేవు. రాజస్థాన్, ఒరిస్సాలలో నిల్వలను వెలికితీసే విషయమై సంస్థ ఒక కార్యక్రమాన్ని రూపొందించింది

ఖనిజాన్ని కరగించేందుకై మరింత పెద్ద కర్మాగారాలను నెలకొల్పే విషయమై దేశీయ నిపుణుల సహాయంతో సాధ్యాసాధ్యాల పరిశీలన చేపట్టబడింది. ఐదవ పథకాలకాలంనాటికి పబ్లిక్ రంగంలో సంవత్సరానికి 100,000 టన్నుల తుత్తునాగం ఉత్పత్తి, 20,000 టన్నుల సీసం ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించబడింది ఈ లక్ష్య సాధనకై రూపొందించబడిన విస్తరణ కార్యక్రమం వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

విశాఖపట్టణం వద్ద ఖనిజాన్ని కరగించే కొత్త కర్మాగారం నిర్మాణం. 1977నాటికి ఇక్కడి సంవత్సరానికి 30,000 టన్నుల తుత్తునాగం. 10,000 టన్నుల సీసం ఉత్పత్తి అవుతుంది.

దేబారీవద్ద గల తుత్తునాగం కర్మాగారం విస్తరణ 1976-77 నాటికి ఈ కర్మాగారం పాటవం సంవత్సరానికి 18,000 టన్నుల నుండి 45,000 టన్నులకు పెంచబడుతుంది. ఈ విస్తరణ కార్యక్రమంలో భాగంగా 1974, మే నెలలో దేబారీవద్ద ఒక కొత్త కొలిమి ప్రారంభించబడింది

బిలేరియావద్ద ఒక కొత్తగని అభివృద్ధి, 1977-78 నాటికి గనిలో రోజుకు 2000 టన్నుల తుత్తునాగం ఖనిజం ఉత్పత్తి అవుతుంది.

రాజ్‌పురా-దారీబావద్ద ఒక కొత్తగని అభివృద్ధి 1978-79 నాటికి ఈ గనిలో రోజుకు 3000 టన్నుల ఖనిజం ఉత్పత్తి అవుతుంది

టుండూలోని సీసం ఖనిజం కరగించు కర్మాగారాన్ని బాగుచేయటం, 1974-75 నాటికి సాలుకు 6000 టన్నుల సీసం ఉత్పత్తి అయ్యేలా కర్మాగారం పాటవాన్ని విస్తరించడం

ఐదవ పథకాల కాలంలో ఈ సంస్థ విస్తరణ అభివృద్ధికి రూ.75 కోటు ఖర్చు అవుతుందని అంచనా. 1978-79 నాటికి ఈ సంస్థకు పెట్టిన పెట్టుబడి వందకోట్లకు పెరుగుతుంది

సర్కార్ జిల్లాల్లోకౌన్సిల్ స్థానాలకుపోలింగ్ పూర్తి

హైదరాబాద్, జూలై 7 (పి.టి.ఐ)

రాష్ట్ర విధాన పరిషత్తులోని 7 స్థానాలకు కోస్తా ఆంధ్ర జిల్లాలనుండి జరిగిన ద్వైవార్షిక ఎన్నికలో 40 వేల మంది పట్టభద్రులు, 25 వేల మంది ఉపాధ్యాయులు నేడు పోలింగ్‌లో పాల్గొన్నారు

వోట్ల లెక్కింపు రేపు ప్రారంభమై మూడు రోజులపాటు కొనసాగుతుంది.

ఈ 7 స్థానాలకు ఉపాధ్యాయులు, పట్టభద్రులు మొత్తం 42 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వీరిలో ఐదుగురు ప్రస్తుత సభ్యులు.

పెద్ద కంపెనీలపై ఆర్డినెన్స్ ప్రభావం

బొంబాయి, జూలై 7

రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు కారణంగా పలువేటు రంగంలోకల సుమారు 200 పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు తమ డివిడెండ్లను తీవ్రంగా తగ్గించవలసిఉంటుందని రిజర్వు బ్యాంకు ప్రకటించిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

5 లక్షలు ఆపైన చెల్లించిన పెట్టుబడిగల 2661 భారీ మధ్యతరహా కంపెనీలు 165.76 కోట్ల డివిడెండ్లను పంపిణీ చేసినది. 5 లక్షలకు తక్కువ లక్షకుపైగా పెట్టుబడిగల 1121 చిన్నకంపెనీలు ఈ సంవత్సరానికి 9 కోట్లకు తక్కువగానే లాభాలు పంచిపెట్టాయి.

డివిడెండ్లపై ఆంక్షల విధింపు చిన్న కంపెనీలకు వర్తించవు. కోటి రూపాయిలకుపైగా పెట్టుబడిగల 350 భారీ, మధ్యతరహా కంపెనీలకు మాత్రమే వర్తిస్తాయి

1972-73 సంవత్సరానికి ఆ కంపెనీల లాభాలు 220 కోట్లు. 181 కోట్ల డివిడెండ్లు పంచిపెట్టిన తర్వాత 89 కోట్ల లాభాలు వచ్చాయి. ఈ కంపెనీలు పంపిణీ చేసిన డివిడెండ్లు 60 శాతానికి వస్తాయి అంటే ఇప్పుడున్న ఆంక్షకుమించి పంచిపెట్టిన డివిడెండ్లు 58 కోట్లు.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో మాంద్యం ప్రవేశించింది. సెంచురిలు 4 శాతం విలువ 605 రూపాయల నుండి 475కు తగ్గింది. గుజరాత్ పెర్టిలైజర్స్ 598 నుండి 500 రూపాయలకు తగ్గింది.

భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె.కె. బిర్లా రాష్ట్రపతి ఆర్డినెన్సుపై వ్యాఖ్యానిస్తూ కంపెనీల డివిడెండ్ల పంపిణీపై 12 శాతం గరిష్ఠపరిమితి విధించడం వల్ల షేర్లలో ఎవరూ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రారని అన్నారు.

జమాతే ఇస్లామి ముద్రణ సంస్థ నుండి పోస్టర్లు పోలీసుల స్వాధీనం

శ్రీనగర్, జూలై 7 (పిటిఐ)

జమాతె ఇస్లామి సంస్థ నెలకొల్పిన ఒక ప్రైవేట్ ట్రస్టు ఆధీనంలోని ఒక ముద్రణా సంస్థ నుండి అభ్యంతరకరమైన వాల్ పోస్టర్లను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో షేఖ్ అబ్దుల్లా చర్చలు జరపడాన్ని వ్యతిరేకించే జమాతే ఇస్లామి, మౌలానావరూక్ అనుయాయుల పోస్టర్ల ఉద్యమాన్ని పురస్కరించుకొని ఈ దాడులు జరిగాయి.

ఫక్రుద్దీన్ అహ్మద్‌ను బలపరచరాదని అకాలీదళ్ నిర్ణయం

అమృత్‌సర్, జూలై 7 (పి.టి.ఐ.)

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ ఒక వరసకికి చెందిన వ్యక్తి గనుక ఆయనను తాము బలపరచబోవడం లేదనీ అకాలీదళ్ ప్రకటించింది.

అభ్యర్థిని ఎంపికచేసే ముందు ప్రధాన మంత్రి అన్ని పక్షాలను, ప్రాంతీయ రాజకీయ పార్టీలను, సంప్రదించి ఉండవలసిందని పార్టీ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కేంద్రం ఆర్డినెన్సులపట్ల సర్వత్రా అసంతృప్తి

న్యూఢిల్లీ, జూలై 7

ప్రభుత్వం నిన్న జారీచేసిన రెండు ఆర్డినెన్సులను ఎ ఐ టి యు.సి. కమ్యూనిస్టు పార్టీలతోసహా పెక్కురాజకీయపార్టీల నాయకులు ఇతరులు ఖండించారు

ఆర్డినెన్సుల ద్వారా "వేతనాలను స్తంభింపజేసినదే" అయినదని ఎ ఐ.టి.యు.సి. వ్యాఖ్యానించింది. అధికారవర్గాల వారు ప్రారంభించిన ఈ దాడిని తిప్పికొట్టవలసిందిగా శ్రామిక వర్గానికి పిలుపు ఇచ్చింది.

వేతనాలు, బోనసులు, శ్రామికులకు లభించే ఇతర ఆదాయాలకు భంగం కలిగిస్తున్న ఆర్డినెన్సును కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ ఆర్డినెన్సును ఉపసంహరించుకొనేటట్టుపోరాటం సాగించడంలో కమ్యూనిస్టుపార్టీ, అన్ని ప్రజాస్వామిక, వామపక్షాలతో, బృహత్తరమైనదని ఆయన ప్రకటించారు.

రామానుజం సూచన

మద్రాసు: నిన్న ప్రకటించిన ఆర్డినెన్సులకు తోడు, అన్ని అత్యవసర సరుకులను పంపిణీచేసే కొరుకుడుకాలా ఎర్పాటుకు ఒక ఆర్డినెన్సు, పట్టణ ఆస్తులు, ఆదాయాలపై పరిమితి విధించే మరో ఆర్డినెన్సును ప్రభుత్వం జారీచేయాలని ఐ ఎన్ టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ రామానుజం మద్రాసులో ఒక ప్రకటనచేస్తూ సూచించారు. కేవలం వేతనాలు, బోనసులు, డివిడెండ్‌లను స్తంభింపచేసే ఈ ఆర్డినెన్సులవల్ల ప్రభుత్వం ఆశించినలక్ష్యం నెరవేరబోదని ఆయన వ్యాఖ్యానించారు

జమ్ము: ధరల స్థాయిని అదుపులో పెట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం వేతనాలను మట్టుకు స్తంభింపజేసినటయినదని జనసంఘ నాయకుడు పి వాజ్‌పేయి విమర్శించారు

ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సులవల్ల నోటముమ్మరం తగ్గబోదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పీలమోడి అహ్మదాబాద్‌లో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

రైల్వే కార్మికసంఘ ఆక్షేపణ

వేతనాల హెచ్చింపు, డి.ఎ. చెల్లింపునకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేయడం కేంద్ర సిబ్బందికి అత్యంత విషాదకరమైన సంఘటన అని దక్షిణ మధ్యరైల్వే కార్మిక సంఘం అభివర్ణించినది.

వాస్తవానికి సబ్సిడీ తదితర వస్తువుల ధరలు పెంచడంలో పెట్టుబడిదారుల కోర్కెలకు తలఒగ్గిన ప్రభుత్వం దవ్యోల్బణం పేరు చెప్పి ఉద్యోగులపై యుద్ధం ప్రకటించినదని సంఘ కార్యదర్శి శ్రీ ఆర్.వి. సుబ్బారావు నేడు సికింద్రాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.

ధరలను అదుపులోకి తెకుండా వేతనాల స్థిరీకరణకు చర్య గైకొనడం న్యాయ సమ్మతం కాదని ఇది అక్షేపణీయమైన చర్య అని ఆయన విమర్శించారు.

బెల్గామ్ సమీపంలో 2 వేల ఏళ్లనాటి పట్టణ శిథిలాలు

బెల్గామ్, జూలై 7

ఇక్కడికి సమీపంలో వాడగావ్ మాధవనగర్ పొంతంలో రెండున్నర చదరపు కిలోమీటర్ల వైశాల్యం గల ప్రదేశంలో సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం నిర్మితమైన పట్టణ శిథిలాలు బయటపడాయి.

ధార్వార్‌లోని కర్నాటక విశ్వవిద్యాలయానికి చెందిన తన్నత పరిశోధన సంస్థ, ప్రాచీన భారతచరిత్ర విభాగాలకు చెందిన పరిశోధకుల బృందం ఈ పట్టణాన్ని వెలికితీయడానికి సంబంధించిన తవ్వకాలను 1972లో ప్రారంభించారు.

ఈ తవ్వకాలలో అనేక ఇటుక కట్టడాలు, బయటపడ్డాయి. బూగృహాలు గల తవనాలు, ధ్రైనేజి ఏర్పాట్లు బావులుకూడా ఈ తవ్వకాలలో బహిర్గతమైనాయి.

కేంద్ర మంత్రివర్గ కార్యాదర్శి వివరణ

(1వ పేజీ తరువాయి)

వారి పేరట ప్రత్యేక అక్కౌంట్లలో నిలవ జేయబడి ఉంటుంది.

నోట్ల మమ

ఆయుః ప్రమాణం పెంపునకై రష్యా అమెరికాలసంయుక్తకృషి

మాస్కో, జూలై 7

శాస్త్ర పరిశోధనలు, కృత్రిమ హృదయ కోశం తయారీ విషయమై సహకారం గురించి సోవియట్-అమెరికన్ అగ్రనాయకులమధ్య కుదిరిన ఒప్పందానికి చాలా చారిత్రక ప్రాధాన్యంవుంది.

20వ శతాబ్దిలో గుండెజబ్బులు మానవ జాతికికొత్త పెనుపీడగావున్నాయి. అమెరికాలో సోవియట్‌లో, ప్రపంచంలో మరణ సంఖ్యకు ముఖ్యకారణంఇదే. సమర్థవంతమయిన కృత్రిమ హృదయకోశం ప్రపంచంలో మరణసంఖ్యను బాగా తగ్గిస్తుంది. ఈ గుండెజబ్బులపై సంయుక్తంగా దాడి జరిపేందుకు ఈ రెండు పెద్దరాజ్యాలూ తమ డాక్టర్లనూ, శాస్త్రవేత్తలనూ సమీకరిస్తున్నాయి. సమానత్వం, పరస్పరలాభం ప్రాతిపదికపై శాస్త్రపరిశోధన రంగంలోనూ, కృత్రిమ హృదయకోశం తయారీలోనూ శాస్త్ర, సాంకేతిక సహకారాన్ని పెంపొందించుకొనేందుకు రెండుదేశాలూ అంగీకరించాయి.

పరిశోధనలోనూ, సహాయక రక్త ప్రసరణను నడిపించే పరికరాలూ, పనిముట్టూ ఉమ్మడిగా తయారు చేయడం; పరీక్షించడంలోనూ రెండుదేశాల వైద్యశాస్త్రవేత్తలు తమ కృషిని ఏకాగ్రం చేస్తారు. గుండెకాయను పూర్తిగా మార్చి కొత్తది అమర్చడం ఈ ఉమ్మడిశాస్త్ర పరిశోధనల సాహసోపేత లక్ష్యం మానవత్వంతో కూడినదినం

ఈ అసాధారణ కార్యం విజయవంతం కాగలదనే విశ్వాసంతో సోవియట్-అమెరికాలు తమ శాస్త్ర సాంకేతిక సమాచారాన్ని యిచ్చిపుచ్చుకోవడం సాగిస్తాయి. ఉమ్మడి సమావేశాలను కార్యకారిణి సమావేశాలను నిపుణుల సమావేశాలను జరుపుతాయి. ఉమ్మడి ప్రచురణలు తేవడానికి, సాంకేతిక నియమ నిబంధనావళుల ప్రచురణకూ సోవియట్-అమెరికన్ శాస్త్రవేత్తలుసిద్ధంగా వున్నారు ఒకరొకరి సాంకేతిక సాధనాలూ, పరికరాలూ దురించి తెలుసుకొంటారు. వానిని యిచ్చిపుచ్చుకోంటారు

వివిధ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక జీవితరంగాలలో సోవియట్- అమెరికా సహకారాన్ని వర్ధించడంలో 'ఉమ్మడి' పదం స్థిరపడుతూంది అణుయుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాటంలో ఉమ్మడి కృషి మధ్య పాత్యంలోనూ, ఇతర తావూ శాంతిని అన్వేషించడంలో ఉమ్మడికృషి అంతరిక్షంలోకి ఉమ్మడిగా పయాణం ప్రతిమనిషికి, మొత్తం మానవజాతికంతకు ఉపయోగకరంఅయ్యేటట్లు కృత్రిమ హృదయకోశం తయారీకి ఉమ్మడికృషి రెండు రాజ్యాలూ సహకారావసరాన్ని గుర్తించి చేసుకొన్న ఒప్పందాలుమాత్రమే కావివి కాలగతి వాంఛయిది అది సలక్లిష్టమైన సమస్యల్ని ప్రపంచంలోని పెద్దచిన్న రాజ్యాలన్నిటి ఉమ్మడి ప్రయత్నాలు మాత్రమే పరిష్కరించగలవని కాలం చూపుతూంది

అధికార భాషా సంఘం పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జూలై 7

అధికార భాషాసంఘంవారు జూలై 8 నుండి 15వ తేదీవరకు తూర్పు, గోదావరి పశ్చిమగోదావరి జిలాలలో పర్యటిస్తారు.

ఈసంఘసభ్యులు తమ పర్యటన సందర్భంలో అనధికార సభ్యులనుకూడా కలుపుకుని వారి అభిప్రాయాలను తెలుసుకోదలచారు ఈసంఘ సభ్యుల పర్యటన సందర్భంలో వారిని కలుసుకోదలచిన అనధికార సభ్యులు తమ తమ పాంతాల తహసీల్దారును సంప్రదిస్తే, వారు తగిన ఏర్పాట్లు చేస్తారు.

ఈసంఘం అధ్యక్షుడు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఇతరసభ్యులు శ్రీ వి.పి. రామచారి, ఎం.ఎల్.సి, శ్రీమతి టి ఎస్. అనసూయ ఎం. ఎల్. ఎ. శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఎం.ఎల్.ఎ, శ్రీ టి. నాగేశ్వరరావు.

వారు జూలై 7వతేదీ రాత్రి హైదరాబాద్ నుండి బయలుదేరి ఏలూరు చేరారు జూలై 8న ఏలూరు, భీమడోలు, జూలై 9న తాడేపల్లిగూడెం, గణపవరం, భీమవరం, జూలై 10న విస్సాకోడేరు, నర్సాపూర్, రోజోలు, జూలై 11న ముమ్మిడివరం అమలాపురం, కొత్తపేట, కపిశేశ్వరపురం, జూలై 12న రామచంద్రపురం, కాకినాడ; జూలై 13న రాజమండ్రి, రంపచోడవరం; జూలై 15న పోలవరం, కొయ్యలగూడెం; జంగారెడ్డి గూడెం, బుట్టాయిగూడెం సందర్శిస్తారు.

గాంధీ నగర్‌లో జ్ఞాన యజ్ఞం

సికిందరాబాద్, జూలై 7

గాంధీనగర్ సికిందరాబాద్‌లోని శ్రీరామ భజన మందిరంలో శ్రీ విమలానంద నరసింహ భారత స్వాములవారు నిజాబ్దపద భద్రపూర్ణిమ 1974 అక్టోబర్ మొదటి తేదీవరకు జ్ఞానయజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 7 నుండి 8 వరకు జాతుర్మాస్య వ్రతం సాయంత్రం 6 నుండి 8 వరకు ఉపనిషద్వాక్య ప్రవచనంహోత సంహిత ననుసరించి గీతోపన్యాసములు జరుగుతాయి. వినాయకచవితి, గోకులష్టమి భావణి, అనంతపద్మనాభ చతుర్దశి పర్యటనలో విశేష కార్యక్రమాలుంటాయి.

వనపర్తి విశ్వహిందూ పరిషత్ సభలు

మహబూబ్‌నగర్, జూలై 7

విభాగ్ కార్యదర్శి శ్రీ నందిగం రామమూర్తి జిల్లాకార్యదర్శి శ్రీ యేలంద రమ మారెడి అధ్వర్యంలో వనపర్తి తాలూకాలోని వివిధశాఖల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో 28 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పరిషత్ ఆశయాదర్శాలను, సంఘదినాత్మక విషయాలను,గూర్చి శ్రీ యెలందరమమారెడి వివరించినారు. డిసెంబర్ 15వ తేదిన జరుగనున్న తిరుపతి ధార్మిక సమ్మేళనం సన్నాహాలు ఉద్దేశాలనుగూర్చి శ్రీ నందిగం రామమూర్తి వివరించినారు విశ్వహిందూ పరిషత్ తిరుపతి ధార్మిక సమ్మేళనానికి వనపర్తి తాలూకానుండి 300 మందిని ప్రతినిధులుగా తీసికొని వస్తామని, 3500 వసూలు చేస్తామని కొందరు కార్యకర్తలు వాగ్దానం చేసారు.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాద్, జూలై 7

హైదరాబాదు, సనత్‌నగర్‌లోని ఎక్స్‌కోట్ కంపెని యాజమాన్యానికి, అక్కడి పనివారలకూ మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

ఎపి ఎస్. ఆర్. టి సి హైదరాబాదు జిల్లా 11 డిపో యాజమాన్యానికి అక్కడి డ్రైవరు, శ్రీ మహబూబుఖాన్‌కూ మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

బసంత్‌నగర్‌లోని కేశోరామ్ సిమెంటు వర్క్సు లిమిటెడ్ యాజమాన్యానికి అక్కడి ఉద్యోగి శ్రీ ఎం నారాయణకూ మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

ఒంగోలులోని శ్రీ ఆంజనేయ పొగాకు కంపెని యాజమాన్యానికి అక్కడి ఉద్యోగులకూ మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని పారిశ్రామిక న్యాయస్థానానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

బొంబాయిగోదాముల్లోని చక్కెర, ధాన్యాలునష్టం

బొంబాయి, జూలై 7 (పి టి ఐ)

గత గురువారంనాడుబొంబాయిలో కుండపోతగా కురిసిన వర్షాలవల్ల గోదాములలో నిలవచేసిన చక్కెర, ఆహారధాన్యాలు, గోధుమపిండి,నూనెగింజలూ ఉల్లిపాయలు అలుగడలు, ఇతర పరిశ్రమ దినుసులు పెద్ద మొత్తాలలో వాననీటిలో కరిగి కొట్టుకొనిపోవడంగానీ కుళ్లి పాడయిపోవడం గాని సంభవించింది.

హోల్‌సేల్ దుకాణాలు, గోదాములు అధికంగావున్న మధ్య బొంబాయిలో ఈ వర్షాలకు రోడ్లపై మీటరుకన్న ఎత్తుగా నీరు ప్రవహించింది. గోదాముల తలుపుల సందులనుండి లోనికి ప్రవేశించిన నీరు అడుగు కింతిరెండు వరసలలోని బస్తాలలోని సరకులనైనా తడిపివేయడువచ్చునని భావిస్తున్నారు.

ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు ఇంకా ఈ గోదాములను పరిశీలించవలసివున్నది. ఈ లోగా బొంబాయి చక్కెర వ్యాపారుల సంఘం ఒక ప్రకటనచేసూ ఈ వర్షాలవల్ల వెయ్యి బస్తాలపైగా చక్కెర నీటిలో కరిగిపోయిందని ప్రస్తుత బహిరంగ మార్కెట్ రేట్లు ప్రకారం ఈ నష్టం 4 లక్షల 40 వేల రూపాయలు ఉంటుందనీ, ఇదికాక రెండు వేలనుండి మూడువేలవరకుబస్తాలచక్కెర తడిసిపాడైపోయిందనీ అన్నారు.

చేనేత కనీసవేతనాలపై రిట్ కొట్టివేత

హైదరాబాద్, జూలై 7

నేత కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను సవాలుచేసూమాస్టర్ వీవర్సు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినదని తెలంగాణా చేనేత కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం తెలియజేశారు.

హైకోర్టు తీర్పుపట్ల అయనహర్షం ప్రకటిస్తూ ఇది నీదలయిన నేత కార్మికుల విజయమని అన్నారు.

చేనేత కనీస వేతనాల కమిటి సభ్యులు ఈనెల 11వ తేదీన కరీంనగర్‌లో అక్కడి మాస్టర్ వీవర్లతో సమావేశమవుతారనీ మర్నాడు పొద్దుటూరు, మాదవరములకు వెళ్లి అక్కడి చేనేత కార్మికులతో మాట్లాడతారని ఈ కమిటి సభ్యుడైన శ్రీ వెంకటేశం తెలిపారు.

సమష్టి ప్రయోజన నిధి సంఘం ఏర్పాటు

హైదరాబాద్, జూలై 7

ధర్మాదాయ, దేవాదాయ చట్టం క్రింద కమిషనరు ఎప్పటికే నిధుల నిర్వహణ నిమిత్తం సామూహిక ప్రయోజన నిధి సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి యీసంఘానికి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

దేవాదాయ శాఖ మంత్రి మాజీ శాసన సభ్యుడు డాక్టర్ ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య అల్వాల్) శ్రీ చెరకుపాడ వెంకటరత్నం ఎం.ఎల్.ఎ) అనంత వెంకటరెడ్డి ఎం.ఎల్.ఎ) కూడా ఈ సంఘంలో సభ్యులు.

భవననిర్మాణవ్యవహారాల జాతీయసంస్థ విస్తరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 7

భవన నిర్మాణ వ్యవహారాల జాతీయ సంస్థను విస్తరింపజేస్తారు

ఇందుకుగాను అవసరమైన వివిధచర్యలను సూచించడం కోసం ఒక సంఘాన్ని కూడా నియమించడం జరిగింది

భవన నిర్మాణ వ్యవహారాల జాతీయ సంస్థనిర్వాసికిఇప్పటికి ఇరవై సంవత్సరాలు అయింది. భారత ప్రభుత్వ నిర్మాణాలు, గృహనిర్మాణాల మంత్రిత్వశాఖకు అనుబంధంగా ఏర్పాటైన ఈసంస్థ గత రెండు దశాబ్దాల కాలంలోగృహనిర్మాణం, భవనాల నిర్మాణాలకు సంబంధించినరంగంలో ఘన విజయాలు సాధించింది ఈసంస్థ చేసిన శాస్త్రీయ పరిశోధనా ఫలితంగా జాతీయ స్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించింది అయినప్పటికి ఈసంస్థ లక్ష్యాలు ఏమిటో, విధులు ఏమిటో చాలామంది ప్రజలకు తెలియదు ఈసంస్థ కొన్ని ప్రత్యేక విధుల నిర్వహిస్తున్నది ఆ విషయం ముందుగా అర్థంచేసుకోవాలి అసంగతి తెలియకనే కొంతమంది ఈసంస్థ పనిని ఇండ్లు కట్టిందని అడుగుతారు. ఆ మాటకు వస్తే గృహాల నిర్మాణానికి ఉద్దేశించిన సంస్థ కాదిది.

సాంకేతిక పరిశోధన ఫలితాలవల్ల ఈ రంగంలో ప్రయోజనం కలిగేలా చెయ్యడానికి ఈసంస్థ కృషి చేస్తున్నది. తక్కువ ఖర్చుతో నిర్మాణం కొనసాగించాలనీ, దేశంలో గృహాలు మరింత కట్టదిట్టంగా నిర్మించాలనీ ఈసంస్థ ఉద్దేశిస్తున్నది. గృహనిర్మాణ సామగ్రి ఉత్పత్తి పెంచి ఎత్తున పెంపొందింప చెయ్యడానికి, ఈ రకం సామగ్రి తయారీ నిమిత్తం కొత్త పరిశ్రమలు స్థాపించడానికి ఈసంస్థ కృషి చేస్తున్నది పరిశోధనా ఫలితాలను వినియోగంలోకి తీసుకొని రావడానికి ప్రయోగాత్మక పాతిపదికపై నిర్మాణం పనులు, పథకాలు అమలు పరచడానికి అయ్యే ఖర్చులో కొంత ఈసంస్థ భరిస్తున్నది పరిశోధన, శిక్షణ, పదర్శన కార్యక్రమాల మూలంగా గ్రామ పాంతాల గృహాల నిర్మాణానికి ఈసంస్థ పోత్సాహం ఇస్తున్నది అత్యంత ఆధునికమైన నిర్మాణ పద్ధతులు గృహ నిర్మాణ పద్ధతులను గురించి పూర్తి వివరాలు సేకరించి అందరికీ తెలియ చేయడానికీ,అప్పుడప్పుడు పదర్శనం గృహాల భవనాల నిర్మాణం శీఘ్రంగా జరగేలా చెయ్యడానికి ఈసంస్థ కృషిచేస్తున్నది ఈ సంస్థ ఒకచెప్పున దేశంలోనూ, విదేశాలలోనూ ఇతర పరిశోధన సంస్థలు, నిర్మాణ వ్యవహారాల సంస్థలలోనూ, మరొక వైపున నిర్మాణ వ్యవహారాల పభుత్వ, ప్రయివేటు సంస్థలలోనూ సంప్రదింపు జరుపుతూ వాటితో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొన్నది. ఈసంస్థ పరిశోధన ఫలితాలను గురించి వినియోగదారులకు వివరించడమే కాకుండా భవన నిర్మాణ రంగంలో కృషి చేస్తున్నవారి అవసరాలను గురించి పరిశోధన సంస్థలకు తెలియచేస్తుంది. ఇందువల్ల పరిశోధకులకూ, వాడకందారులకూ మధ్య సంబంధం ఏర్పడుతున్నది ఇందునిమిత్తం సాంకేతిక గ్రంథాలు, ఫిల్ములు ఇతర పత్రాలు సేకరించి ఒక గ్రంథాలయం నడుపుతున్నారు. అనేక గోష్ఠులు, సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. సాంకేతిక శాస్త్ర గ్రంథాలు ప్రచురిస్తున్నారు. నిధులు పరిమితంగా ఉండడంవల్ల ఈసంస్థ కేవలం కార్యాలయంలో జరిగే పనులు మాత్రమే నిర్వహిస్తున్నది.

ఈసంస్థ స్వయంగా గృహాలు, భవనాలు నిర్మాణానికి పూనుకోదు. అయితే నూతన నిర్మాణ పద్ధతులకూ, కొత్తరకం నిర్మాణ సామగ్రులకూ ప్రచారం కల్పించేందుకు గాను ప్రయోగాత్మకంగా గృహ నిర్మాణ పథకాలు అమలు పరిచడానికి అయ్యేఖర్చు భరిస్తున్నది. పరిశోధన, దర్యాప్తుల ఫలితంగా రూపొందించిన ఆధునిక పద్ధతులను విధిగా అవలంబించేటట్లు చేసే బాధ్యత ఈసంస్థ నిర్వహించడంలేదు. శాసన సంబంధమైన అధికారాలుకానీ, ఇతరవిధంగా చర్యలు తీసుకొనే అవకాశంగానీ లేనందువల్ల ఈసంస్థ ఈబాధ్యత స్వీకరించేదిలేదు. గృహ నిర్మాణము, భవన నిర్మాణ రంగంలో సాధించిన అభివృద్ధిని గురించి, అత్యంత ఆధునిక పద్ధతులను గురించి వాడకం దారులకు విధాన నిర్దేశలకూ తెలియచెయ్యడం మరొక ఈసంస్థ విధి. ఈ సంస్థ ఆసియా, దూర పాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంస్థ కార్యదర్శి కార్యాలయంతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొని అంతర్జాతీయ రంగములో ప్రముఖ పాత వహిస్తున్నది ఇది సమితితాలూకు గృహనిర్మాణ వ్యవహారాల కేంద్రంగాకూడా వ్యవహరిస్తున్నది. ఈ సంస్థలో సభ్యత్వంకల దేశాలతో కూడా సంబంధం పెటుకొన్నది. ఈ సంస్థకు చెందిన నిపుణులు, సలహాదారులు ఆసియా దూర పాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంస్థలలోనూ, సమితికిచెందిన ఇతర పత్యేక సంస్థలలోనూ పని చెయ్యడానికి వెళుతున్నారు. సాంకేతిక అంశాలకు సంబంధించి ఎవరైనా ఈసంస్థతో సంప్రదింపులు జరపవచ్చును. ఆసియా, దూర పాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘంలో సభ్యత్వంకల దేశాలకూ, ఆసియాలో ఇతర వర్తమాన దేశాలకూ చెందిన అభ్యర్థులకోసం ఈసంస్థ అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ తరగతులుకూడా నిర్వహిస్తున్నది. బాలా పరిమితంగా ఉన్న ఆర్థిక, అంగబలాన్ని వినియోగించుకొనే ఈసంస్థ అనతికాలంలో శీఘ్ర కృషి కొనసాగించి లక్ష్యాలు సాధించింది. మనదేశంలో గృహ నిర్మాణానికి సంబంధించి అనేక సమస్యల పరిష్కారానికై ఈ సంస్థలు నిర్విరామంగా కృషి చేస్తున్నది.

మురీవద్ద ప్రదర్శకులపై కాల్పులు: ఒకరిమృతి

రాంచీ, జూలై 7 (పి,టి.ఐ)

ఇక్కడికి 45కిలోమీటర్ల దూరంలోని మురీవద్ద అల్యూమినియం ఫ్యాక్టరీ బయట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పదర్శనలు జరిపిన వారిపై పోలీసులు కాల్పులు జరపగా ఒకవ్యక్తి మరణించాడని పలువురు గాయపడారనీ యువజని కాంగ్రెస్ వర్గాలవారు తెలియజేశారు.

ఈ సంఘటనను గురించిన అధికార ప్రకటన ఇంకా వెలువడలేదు.

అల్యూమినియం ఫ్యాక్టరీలో స్థానికులకూ యితరులకు ఉద్యోగాలనుండి తొలగించినవారికి ఉద్యోగాలివ్వాలని యువజన కాంగ్రెస్ ఆందోళన జరుపుతున్నది. ఈ నెల 2నుండి ఎనముదుగురు యువజనులు ఈ సందర్భంగా నిరవధిక నిరహార దీక్ష కూసాగిస్తున్నారు.

కలరానిరోధానికి వేములవాడలో చర్యలు

వేములవాడ, జూలై 7

వేములవాడ పంచాయతిసమితి సిబ్బంది మూడవారి సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్ భగవంతరావు అధ్యక్షతన జరిగినది

ఈ సంవత్సరము ఇంతవరకు జరిగిన వ్యవసాయ మరియు ఇతర కార్యక్రమాలపై ఈసమావేశములో కూలంకషమైన చర్చ జరిగినది సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్ భగవంతరావు సిబ్బంది నుద్దేశించి మాటాడుతూ వర్షాకాలమందు కలరా వచ్చే అవకాశములు కనబడుచున్నవి కాబట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములవారి సహకారముతో గ్రామములోనున్న బావులందు బిడి-గుమ్మెడరు విధిగా తగుపవలెనని సిబ్బందిని ఆదేశించినారు

ముందు జాగ్రతకోసము గ్రామపంచాయతీలో అత్యవసరమైన మందులను నిల్వయుంచుకోవలయుననికూడా ఆయనసూచించారు

గ్రామాభివృద్ధి అధికారులు కార్యులపెన సాయికి ఎడ్లవులను సక్రమమైన పద్ధతిలో రైతులందరికీ అందునటుగా పని చేయాలని ఉద్బోధించినారు.

సమావేశములో తాత్కాలిక మండలాభివృద్ధి అధికారి శ్రీ సయ్యద్ ఇసాక్‌కూడా మాటాడినారు.

'స్థానిక' పదనిర్వచనం పట్ల హుజూరాబాద్ విద్యార్థులతీవ్ర అసంతృప్తి

హుజూరాబాద్, జూలై 7

నాలు సంవత్సరాలుగా నివాసస్థానం కల్గియున్నవారిని 'స్థానిక అభ్యర్థి'గా నిర్వచించడం పట్ల హుజూరాబాద్ తాలూకా విద్యార్థి కార్యాచరణసమితి నిరసన తెలియజేసింది

"ఈనిర్వచన ప్రభావంవలన తెలంగాణ ప్రయోజనాలకు తీవ్రమైన నష్టం జర్గుతుందని సమితి విమర్శించింది ప్రజాప్రతినిధులతో నిమిత్తం లేకుండా విద్యార్థులు-ఉద్యోగులు ఈవిషయంలో సంఘటితంగా పోరాడాలని" సమితి విజ ప్తి చేసినది.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956 ననుసరించి స్థాపించబడినది)

హైదరాబాదు డివిజనల్ కార్యాలయము

శ్రీ మహమ్మద్ భాజా, జిలాపరిషద్ హైస్కూల్, పోన్కల్ (నిర్మల్ తాలూకా) జీవితంపై మాచే ఇవ్వబడిన నెం. ఎస్. 879980వ1 పాలసీ పోయినదని తెలియవచినది. ఈ తేదీనుండి ఒక నెలలోగా అభ్యేపణ లేమీ మాకు లేరనిపక్షంలో డూప్లికేట్ పాలసీ ఇవ్వబడును.

సం/- కె. వై. శాస్త్రి

డివిజనల్ మేనేజర్

ప్రదేశం: హైదరాబాదు

తేదీ: 8/7/74

(R-6346, 650/5447)

ప్రకటన

నార్లయిలు మహదేవుని సంగమ్మ భర్త నాగమల్లయ్య నివాసం, కోమరవెల్లి, తాలూకా, జనగాం, జిల్లా వరంగల్. వీరికి వంశ పారంపర్యముగా వచ్చుచున్నసిరాస్తి శ్రీ మల్లికార్జున దేవస్థాన అర్చకత్వములోని భాగము, పట్టాభూమి సర్వే నం. 221/ఏ, 228, ఇంటి నం. 4-27 గల ఆస్తికలదు, సదరు ఆస్తికి నాక్లయిలు సంగమ్మ, వారి ఎకైక పుత్రిక బాలమణి వట్టరీత్యా వారసులుండగా కొందరు వ్యక్తులు పై ఆస్తులను ఇతరులకు ధారా దత్తము చేయుచున్నట్లుగా తెలియవచ్చినది కావున సదరు ఆస్తులను ఎవరైన దాన ధర్మాది విక్రయము చేసినచో అవిచెల్లనేరవు. ఇందుకు భిన్నముగా నడచిన వట్టమునకు గురి కాగలరు.

భాజా మొయినిద్దీన్

బి. ఏ. ఎల్ బి

అడ్వొకేట్ సిదిపేట

మెదక్ జిల్లా ఆం. ప

(R-5442, 5433)

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పెట్రోలియం లిమిటెడ్ (రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో)

డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయము

ఇంటెన్సివ్ కేటిల్ డవలప్‌మెంట్ బ్లాక్,

ఇంటి నెం. 11-3-44,

రెడ్‌హిల్స్, హైదరాబాదు-500004

నెం. 2088/ఎస్ ఎఫ్ఎల్/74

తేదీ 8-7-1974

ప్రకటన

'పశుగాస విత్తనాల' సరఫరాకు సంబంధించిన టెండరు అందజేయుటకు ఆఖరు తేదీ 29-7-1974 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు పొడిగింపబడినది

ఇతర వివరాలకు దిగువ సంతకం చేసిన వారిని సంప్రదించవచ్చును.

డిప్యూటీ డైరెక్టరు

ఇంటెన్సివ్ కేటిల్ డవలప్‌మెంట్ బ్లాక్

హైదరాబాదు

కావలెను

1. ఒక టెండరు జీతం రు. 210-4-250-ఇ బి-5-270. యోగ్యతలు: ముఖ్యమైనవి- (I) మిడిల్‌స్కూల్ స్థాండర్డులో ఉత్తీర్ణత, (II) లిడర్, హాస్టెగ్రేస్, హాస్టళ్లు, ఆర్ఫనేజీ వగైరాలు ప్లాంటేషన్ వంటి వివిధరకాల వైడింగ్‌లో రెండు సంవత్సరాలు అనుభవము.

2. ఒక లేబుల్ రైటర్, జీతం రు. 200-8-206-4-234. ఇ బి-4-250 యోగ్యతలు - మిడిల్‌స్కూల్ స్థాండర్డులో ఉత్తీర్ణత ఇంగ్లీషు మరియు హిందీ లేదా ఏ ఇతర భారతీయ భాషలోనైనా షార్ట్ పెయింటింగ్‌లో జ్ఞానము కోరదగినది - పభుత్వమునే గుర్తింపబడిన శిక్షణాకేంద్రాలలో డ్రాయింగ్, డిసైనింగ్ లేదా పెయింటింగ్ శిక్షణలో సర్టిఫికేట్ వయస్సు రెండు ఉద్యోగాలకు 18మరియు 25 సంవత్సరాలమధ్య షెడ్యూలు జాతి అభ్యర్థులకు వయోపరిమితి సడలింపుగలదు. ప్రొబేషనరీగడువు: ఒక సంవత్సరము.

భారతదేశంలో ఎక్కడికైనా ట్రాన్స్ఫర్ చేయబడవచ్చును మరియు షెడ్యూలు జాతి అభ్యర్థులకు రిజర్వు చేయబడినది.

దరఖాస్తులను సమర్పించే దృవపత్రాలు జతపరచిన సర్టిఫికేట్ల కాపీలతోబాటుగా డైరెక్టర్ ఇన్‌ఛార్జి, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్, హైదరాబాద్ (ఆం ప్ర.)కు 5-8-1974వ తేదీలోగా చేరునట్లుగా పంపవలెను.

DAVP—606(22)/74

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ హైకోర్టుఆఫ్ జుడికేచర్‌లో

సి ఆర్.పి.ఎస్.ఆర్ నెం. 24674 ఆఫ్ 1970లో సి ఎం పి. నెం.127ఆఫ్ 1971

ఆదిలాబాదు డిస్ట్రిక్టు రెవెన్యూ ఆఫీసర్ వెర్సస్ టి.ఎ..నెం. 19.44 ఆఫ్ 1969

దేశెట్టి ఎర్రన్న — రిజిస్ట్ పిటిషనర్ /పిటిషనర్

మరియు

దండుకొట్ల భూమన్న—ప్రతివాదులు నెం.1/ ప్రతివాది నెం.1

దండుకొట్ల భూమన్న, తండ్రిపేరు చిన్నయ్య వయస్సు 35 సం॥లు, వృత్తి;వ్యవసాయం నివాసం; ఖాన్పూరు గ్రామము; నిర్మల్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లాకు

సి ఆర్ పి ఎస్ ఆర్. నెం. 24674 ఆఫ్ 1970 ఫైలింగ్‌లో జరిగిన అలస్యానికి మన్నింపులు కోరుకుంటూ పిటిషనర్ పిటిషనర్ ఒక పిటిషన్‌ను సమర్పించారని గమనించవలెను.

సరైన సమయంలో ఈ నోటీసు మీకు అందజేయబడనందున 5-9-1974వతేదీన పత్యామ్నాయమైన రీతిలో అందజేయబడవలసినదిగా ఉత్తర్వు ఇవ్వబడినందున ఈ నోటీసు పకటించడమైనది.

శ్రీరామకృష్ణమూర్తి

బి ఎస్‌సి. ఎల్.ఎల్.ఎం

అడ్వొకేట్

ఇంటి నెం: 3-4-780/సి,

తుల్జాభవన్ పక్కన బర్కత్‌పురా,

హైదరాబాద్-500027

తేదీ. 5-7-1974

(ఆర్ —నెం:6446)

ఆకర్షణీయమైన డిజైనులు మరియు రంగులలో

క్రొత్తగా వచ్చాయి!

బాంబే డైయింగ్

* చీరెలు * బెడ్‌షీట్లు
* టవళ్లు * సూటింగులు
* షర్టింగులు * ప్రింట్లు వగైరాలు

మీకు ఇష్టమైన వానిని ఎన్నుకొనుటకు ఒకసారివిచ్చేయండి!

మిలన్

బాంబే డైయింగ్ షోరూమ్

బషీర్‌బాగ్, లేడీ హైదరీక్లబ్ ఎదుట, హైదరాబాదు—ఫోన్: 58168

విపిద కారణాలవల్ల పారిశ్రామిక రంగంపై తీవ్ర ఒత్తిడి

పార్లమెంటరీ సలహాసంఘ సమావేశంలో మంత్రి సి. సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, జూలై 7 (పి.టి.ఐ.)

అనిశ్చిత పరిస్థితి, అవరోధాల దృష్ట్యా 1974 సంవత్సరంలో పారిశ్రామిక కోత్పత్తికి సంబంధించిన అంచనాలను ప్రభుత్వము రూపొందించలేదు. అయితే అభివృద్ధి రేటు 1973 సంవత్సరం స్థాయిపై 0 పాయింట్ 7 శాతంకన్న ఎట్టి పరిస్థితులలోను తక్కువ కాబోదని పారిశ్రామిక కాలిపృద్ధి మంత్రిత్వశాఖ ఆశిస్తున్నది.

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వ శాఖకు అనుబంధమైన పార్లమెంటు సభ్యుల సలహా సంఘ సమావేశంలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న పైవిధంగా తెలియచేశారు. విద్యుచ్ఛక్తి రవాణా రంగంలో పస్తుతపు క్లిష్టపరిస్థితి చమురు దిగుమతి చేసుకోవలసిన ఇతర ముఖ్యవస్తువుల దరంలో విపరీతమైన పెరుగుదల వల్ల పారిశ్రామిక రంగం తీవ్ర ఒత్తిడికి గురిఅవుతున్నదనీ, తత్ఫలితంగా ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తి తగ్గినదని ఆయన చెప్పారు.

పారిశ్రామిక లైసెన్సుల మంజూరులో కొత్త పద్ధతిని అమలుపరచి ఎనిమిది మాసాలు మాత్రమే గడచినప్పటికి పెట్టుబడుల ధోరణి ప్రోత్సాహకరంగా ఉన్నదని మంత్రి అన్నారు

అంతర్జాతీయ కార్పొరేషన్ల పాత్ర, మత్స్య పరిశ్రమలో విదేశీ కంపెనీల ప్రవేశము, వివిధ పరిశ్రమలలో ఉత్పాదక శక్తిని వినియోగించుకోవడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంపై సమావేశంలో చర్చ జరిగింది

విదేశీ కంపెనీలు, అంతర్జాతీయ కార్పొరేషన్ల విషయంలో ప్రభుత్వ విధానం గురించి చెబుతూ, పెట్టుబడికి కాకుండా సాంకేతిక సహకారానికి ప్రాధాన్యత ఇస్తారని ఆన్నారు. ఇండియాలో విదేశీ కంపెనీలు ఉన్నాయంటే వాటికి దారి తక కారణాలు ఉన్నాయనీ విదేశీమారక నిబంధనల చట్టం క్రింద దూరంచించిన సూత్రాలను ఈ కంపెనీలకు వర్తింప చేస్తారని ఆయన చెప్పారు.

సమావేశంలో చేపలవేటలో విదేశీ కంపెనీల ప్రవేశం గురించి మాట్లాడుతూ, కొన్ని సందర్భాలలో ప్రభుత్వం అనుమతించినదనీ, మరికొన్ని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన చెప్పారు. సముద్రపు ఉత్పత్తుల ఎగుమతికి అపారమైన అవక

త్వరలో కొత్త జువళి విధానం ప్రకటన

(కిర్లి జూలై 7 (పిటిఐ)

ఆహార పదార్థాలకు సంబంధించిన కొత్త రాజకీయ వాణిజ్య మంత్రిత్వశాఖ కొత్త జువళి విధానం ప్రకటించనున్నది. బాగా డబ్బు సంపాదించడానికి వస్త్రాలు ఎగుమతి చేస్తూ పోకుండా, దేశీయ మార్కెట్‌లో వెనుకంజ పోకుండా చూడడానికి అవసరమైన చర్యలు తీసుకొంటారు.

వాణిజ్య మంత్రిత్వశాఖకు అనుబంధమైన పార్లమెంటరీ సభ్యుల సలహా సంఘ సమావేశంలో మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నిన్న పై విధంగా తెలియచేశారు.

జువళి పరిశ్రమ నూతన విధానాన్ని కేంద్ర మంత్రివర్గం త్వరలో పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

చేనేత పారిశ్రామికుల ప్రయోజనాలకు భంగం కలుగనిరీతిలో మూలధనాలు, బట్టల మిల్లుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం నూతన విధానం ఆశయం. ప్రతి ఉత్పత్తిదారుకు గిట్టుబాటుధర లభించేలా చూడడంకూడా మరొక లక్ష్యంగా ఉంటుంది. 1973-74 సంవత్సరంలో భారతదేశం ఎగుమతిచేసిన సరుకుల విలువ 2450కోట్ల రూపాయలు కేవలం సంవత్సరంకంటె 25 పాయింట్ 2 శాతం అభివృద్ధి సాధించారు. వర్తమాన సంవత్సరంలో 2360 కోట్ల రూపాయల విలువకల సరుకుల ఎగుమతి లక్ష్యంగా నిర్ణయించారని మంత్రి తెలిపారు. 1978-74 సంవత్సరంలో కాపీ, తేయాకు ఎగుమతులలో అభివృద్ధి సాధించారనీ, ఎరువులు, కీటకసంహారక మందులు తదితర అవసరవస్తువులను సకాలంలో సరఫరా చెయ్యడానికి తేయాకు తోటల యజమానులకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

జనుము కార్పొరేషన్, పత్తి కార్పొరేషన్, వీటి పరిశ్రమలోర్థిక నిర్వహణ గురించి సభ్యులు అంతకుముందు విమర్శించారు.

దేశంలో శీఘ్రంగా మత్స్య పరిశ్రమాభివృద్ధి

న్యూఢిల్లీ జూలై 7

దేశంలో 1973-74 లో చేపల ఉత్పత్తి 22 లక్షల టన్నులకు పెగా పెరిగింది. 1968-69 లో మామూలు 17 లక్షలటన్నుల మేరకు మాత్రమే చేపలు పట్టుకొన్నారు సముద్రజలాలలో 15 లక్షల టన్నుల చేపలు పట్టబడ్డాయి. ఈ ఉత్పత్తి 1968-69 లో 11 లక్షల టన్నులు మాత్రమే. నదులలోనూ, చెరువులలోనూ 1973-74 లో 7 లక్షల 84 వేల టన్నుల చేపలు పట్టబడగా 1968-69 లో ఈ ఉత్పత్తి 6 లక్షల 20 వేల టన్నులు మాత్రమే ఉన్నది.

సముద్ర జలతీరాల ఎగుమతికూడా పెరిగింది. 1972-73 లో 88,908 టన్నుల సమ్మిశ్రమ చేపలు మొదలైనవి ఎగుమతి కాగా దీని ఎగుమతి 1973-74లో 48,000 టన్నులకు పెరిగింది. చేపల పేటకు యంత్ర సాధనాలు అమర్చిన పడవలు ఉపయోగించేందుకు ఎక్కువ ప్రోత్సాహం కల్పించారు. ఇప్పుడు దేశంలో యంత్రసాధనాలు అమర్చిన 18,000 కు పెగా పడవలు బాడకంలో ఉన్నాయి. మరో 700 కొత్తరకం పడవలు బాడకంలోకి తీసుకొని వస్తున్నారు.

సిరిసిల్లలో మరమగ్గాల పారిశ్రామికుల సభలు

హైదరాబాద్, జూలై 7

తెలంగాణా ప్రాంతీయ మరమగ్గాల పారిశ్రామికుల సహకార సంఘాల మహాసభ కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల పట్టణంలో ఈ నెల 13 వ తేదీన శనివారం రోజున శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన జరుగగలదని తెలంగాణా ప్రాంతీయ మరమగ్గాల సహకార సంఘాల ఉప సంఘం ఉపాధ్యక్షులు శ్రీ తగ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మహాసభను ప్రారంభించగలరు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రసంగిస్తారు.

అమరచింతలో చక్కెర కొరత

అమరచింత, జూలై 7

మహబూబ్‌నగర్ జిల్లాలోని అమరచింత గ్రామములో చక్కెర కొరతవల్ల ప్రజలకు ఇబ్బందికలుగుతున్నది. ఈ గ్రామములో దొడ్డుబియ్యం పండుతున్నది కాని ప్రజలకు అందుబాటులోలేదు.

ఈ గ్రామానికి 12సంచుల చక్కెర కోటాచప్పుచున్నది. ఈ గ్రామములో 1200 ఇండ్లుకలవు. ఇందికి తగిన కోటాచక్కెర మాత్రం పంపిణీచేసున్నారు. మిగత చక్కెర ఏమైనట్లు ఇటివివరాలన్ని ప్రభుత్వము దృష్టికి ఎన్నోసార్లు తీసుకు వచ్చినా తూడ తగుచర్య తీసుకోనడము లేదు. కావున ప్రభుత్వమువారు ఈ విషయము పై తగుచర్యతీసుకొని ఈ గ్రామ ప్రజలకు చక్కెర సరఫరా అయ్యేటు చూడాలని అమరచింత మునసిఫ్ కౌన్సిలర్ శ్రీ ఎం. గోవిందు విజ్ఞప్తిచేసారు.

రేర్లు ట్యూబుల ఉత్పత్తి పెంపుదల

న్యూఢిల్లీ జూలై 7

నౌకాయాన, రవాణాశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ అధ్యక్షతన జరిగిన రవాణా అభివృద్ధి వ్యవహారాల సంఘం సాయి సంఘ సమావేశంలో పెట్రోలు, పెట్రోలియమ్ ఉత్పత్తుల ధర నివారించగా పెరిగిన పసుత సమయంలో రోడ్డురవాణాకు ప్రాధాన్యం పెరిగిందని సభ్యులు గుర్తించారు. మోటారు వాహనాలకు వెనుక తగిలించే ట్రెయిలర్ బండ్లు మరింతఎక్కువగా వాడకంలోకి తీసుకొని రావడంద్వారా ఇంధనం ఆదా చెయ్యవచ్చునని, జాతీయ రహదారులనూ, వాటిపై అక్కడక్కడ వంతెనలకు మరమ్మతులు జరిపించి మెరుగు పరచాలనీ సభ్యులు సూచించారు. బండ్ల రాకపోకలకు వీలుగా జంట రహదారుల నిర్మాణం జరగాలని కూడా వారు సూచించారు. మోటారు వాహనాల విడిభాగాల కొరత ఏర్పడినందుకు రేర్లు, ట్యూబులధర విపరీతంగా పెరిగినందుకు వారు ఆందోళన వ్యక్తం చేశారు. మోటారు వాహనాల విడిభాగాలను సక్రమంగా పంపిణీ చెయ్యడానికి గాను రేర్లు పంపిణీ వ్యవహారాల కేంద్ర సంఘం ఒకటి ఏర్పాటు అయిందని శ్రీ కమలాపతి త్రిపాఠీ ఈ సందర్భంగా వెల్లడి చేశారు. దారి పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఈ సమావేశంలో దేశంలో గత సంవత్సరంలో 62 లక్షల రేర్లు మాత్రమే తయారుకాగా 1974-75లో 65 లక్షల రేర్లు తయారు కాగలవని తెలియచేశారు.

కన్‌స్ట్రక్షన్ కార్మికుల సంఘం కార్యవర్గం

సికింద్రాబాద్, జూలై 7

కంటోన్‌మెంట్‌లో ఇటీవల ఏర్పాటైన కన్‌స్ట్రక్షన్ కార్మికుల సంఘం కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

రవాణాశాఖ మాజీ మంత్రి శ్రీ ఎమ్. ఎస్ లక్ష్మీనరసయ్య (సలహాదారు) కంటోన్‌మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు వి. దేవరాజన్ (అధ్యక్షుడు) పి. నర్సిములు ఉపాధ్యక్షుడు) ఎ. ఈశ్వర్యయ్య (ప్రధాన కార్యదర్శి) హెచ్. పాండురంగరావు, వి. గండయ్య, (సహాయ కార్యదర్శులు.)

హైదరాబాద్ జిల్లాలో వ్యవసాయ పథకాలు

హైదరాబాద్, జూలై 7

వర్షాకాలం ప్రవేశించడంతో హైదరాబాదుజిల్లా వ్యవసాయశాఖవారు తమ వ్యవసాయ పథకాలను అమలుజరపడానికితమ క్షేత్ర సిబ్బందికి శిక్షణయిచ్చారు. షెడ్యూల్ బ్యాంకులు, ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు హైదరాబాదుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రతినిధులు కూడా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రైతులకు యిచ్చే రుణసహాయం వివరాలు, యితర పరపతి సౌకర్యాలను గూర్చి వివరించారు.

ఎరువుల పంపిణీ పథకం

రెవిన్యూ అధికారుల సహాయంతో వ్యవసాయశాఖవారు రైతులకు కౌలుదార్లకు ఎరువుల సరఫరా గుర్తింపుకార్డుల పంపిణీని ఏర్పాటు చేశారు. వ్యక్తిగత రైతుల కమతాల వివరాలను ఇవ్వడానికి 150000 కార్డులను రెవిన్యూ అధికారులకుపంపారు.

అధికదిగుబడి వరి

అధిక దిగుబడి వరివంగడాల డిమాండును తట్టుకోవడానికి ఐఆర్. 1971 వరి వంగడాలు 846 క్వింటాళ్లు, రత్న వంగడాలు 1100 క్వింటాళ్లు, ఆర్ పి 5-40 వంగడాలు 100 క్వింటాళ్లు కాకి, ఆర్. పి 4-14 వరి వంగడాలు తగినన్ని సేకరించారు. 8 000 ఎకరాలలో వరి సేద్యం చేయడానికి యీ వంగడాలు సరిపోతాయి.

సంకరజాతి జొన్న

ఈ ఖరీఫ్ పంటకాలంలో సంకరజాతి సి ఎస్ హెచ్ 1 జొన్న 100 క్వింటాళ్లు కొనుగోలుచేశారు. వాటిని 2,500 ఎకరాలలో సేద్యంచేయడానికి రైతులకు సరఫరా చేస్తున్నారు ఈ సంవత్సరం వ్యవసాయ శాఖవారు సి.ఎస్ 8541 పేరుతో పిల్లజొన్న కొత్తరకం జొన్న విత్తనాన్ని పంపిణీ చేస్తారు 276 ఎకరాలలో సేయడానికి గాను 1500 కేజీల జొన్న విత్తనాలు ఇప్పటికే రైతులకు పంపిణీచేశారు ఈ పథకంలో జొన్న కుచెందిన వివిధ రకాలు కింద 600 ఎన్నికల పాటి ప్రదర్శన క్షేత్రాలను ప్రతిపాదించారు.

నూనె విత్తుల సేద్యం

నూనెవిత్తుల అభివృద్ధి పథకం క్రింద 3250 ఎకరాలలో అరుణ ఆముదాలను సేద్యం చేయాలని ప్రతిపాదించారు. హరిజనులు, యితర వెనుకబడిన వర్గాలకు చెందిన రైతులకు ఆముదంవిత్తనాలు కొనుగోలుకు కెడికి రు. 2 చొప్పున సబ్సిడీ యిస్తారు. ఈ పథకాన్ని 2000 ఎకరాలకు వర్తింపజేయాలని ప్రతిపాదించారు. 100 ప్రదర్శక క్షేత్రాలను ఏర్పాటు చేస్తారు క్షేత్రానికి రు. 150లు చొప్పున సబ్సిడీని ఎరువులు, కీటకసంహారక మందుల నిమిత్తం యిస్తారు.

పొద్దుతిరుగుడు పువ్వు

జిల్లాలో పొద్దుతిరుగుడు పువ్వు సేద్యం పాదుర్యంలోకి వస్తున్నది. 6225 ఎకరాలలో యీ పంట వేయాలని ప్రతిపాదించారు. ప్లాటుకు రు. 800లు చొప్పున సబ్సిడీ యిస్తూ మరికొన్ని ప్రదర్శక క్షేత్రాలను ఏర్పాటుచేయాలని ఉద్దేశించారు

ఎం.సి.యు. 5 పత్తి

జిల్లాలో ఎం.సి.యు. 5 పత్తి సేద్యం ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు 2000 ఎకరాలలో యీపంట వేయడానికి వీలుగా అన్ని పంచాయతీ సమితులలో పంపిణీ చేయడానికి 100 క్వింటాళ్ల యీ రకం విత్తనాలను నిల్వచేశారు

ఈ పథకాలన్నిటిని అమలుజరిపినప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు అధికమయ్యి, జిల్లాలోని రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుఅవుతుందని ఆశిస్తున్నారు

హుజూరాబాద్ వర్తక సంఘం ఎన్నికలు

హుజూరాబాద్, జూలై 7

హుజూరాబాద్ పట్టణ వర్తక సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినవి ఈ కింది వారు కార్యవర్గసభ్యులుగా ఎన్నికైనారు

అధ్యక్షుడు: జి సాంబయ్య, ఉపాధ్యక్షుడు: జి రామమూర్తి, కార్యదర్శి: కె. నారాయణ, సహాయ కార్యదర్శి: ఎన్ రాంగోపాల్ కోశాధికారి: గోటి విరరావు, కన్వీనర్ పి రాములు కార్యవర్గ సభ్యులు: ఎ మాణిక్యరెడ్డి, పి [illegible] కె. కృష్ణమూర్తి.

ప్రభుత్వ రంగంలో పెద్ద హోటళ్లు నిర్మించరాదని సలహా సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 7

ఇకముందు నుంచి మరీ అత్యవసరం అయితే తప్ప పభుత్వరంగంలో పెద్ద తరహా హోటళ్లనిర్మాణానికి పూనుకోరాదని పభుత్వం నిర్ణయించింది. మామూలు వినోదయాత్రీకులకు పరుకు భిమైన వసతి కల్పించేందుకు మధ్యతరహా హోటళ్లనిర్మాణం చదానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు

ఈ వివరాలు మొన్నిఇక్కడ జరిగిన వినోద యాత్ర పౌరవిమానయాన వ్యవహారాల మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల సలహా సంఘసమావేశంలో ఈ శాఖమంత్రి శ్రీ రాజ బహదూర్ తెలియజేశారు

దామరచేడ్ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

తాండూరు జూలై 7

కొడంగల్ తాలూకా దామరచేడ్ గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు మాజీ మంత్రి శ్రీ మానికిరావు పారంభోత్సవం చేశారు.

కార్యక్రమమునకు పంచాయతీ సమితి పనిడెంటు కె లాల్‌రెడ్డి వైస్ ప్రసిడెంటు ఎం. నందకిశోర్ డి డి ఓ విద్యుచ్ఛక్తి ఇంజనీరు ఇతర అతిథులు కూడా వచ్చారు

మాజీ పదేలు రాంకృష్ణారెడ్డి స్వాగతోపన్యాసముతో సభ ప్రారంభమయింది అందు శ్రీ ఎం రాంరెడ్డి, డి నర్సిములు యువజన సంఘము (పసిడెంటు), కె నాగన్న (యువజన సంఘ ముఖ్యకార్యదర్శి) పి నారాయణరెడ్డి చిచ్చిరెడ్డి గ్రామపరిస్థితిని గురించి మాటాడారు

తరువాత శ్రీ ఎం మాణిక్‌రావు కె లాల్‌రెడ్డి ఉపన్యసించారు. రామకృష్ణారెడ్డి వందనసమర్పణతో కార్యక్రమము విజయవంతముగా ముగిసింది.

నిజామాబాద్‌లో లైబ్రరీలకు గ్రాంట్లు

నిజామాబాద్ జూలై 7

నిజామాబాద్ జిలాలో వివిధ యాజమాన్యములు నిర్వహిస్తున్న పభుత్వముగుర్తింపుగల గంధాలయాలకు పతిసంవత్సరము జిల్లా గంధాలయసంస్థద్వారా పభుత్వము గ్రాంటు మంజూరుచేస్తున్నది.

1974-75 సంవత్సరమునకు అట్టి గ్రాంటు పొందుటకు గంధాలయాల యాజమాన్యమువారు తమ దరఖాస్తులను నిర్ణీత పారములో 15వ తేదీలోగా అందునట్లు జిల్లా గంధాలయసంస్థ కార్యదర్శికి పంపాలి

అంతవరకు పభుత్వము గుర్తింపు లభించని గంధాలయాలు గూడా పూర్తి వివరములతో ప్రభుత్వ గుర్తింపుకు గ్రాంటుకోసం తెలుగు జిల్లా దరఖాస్తులను పంపవచ్చు దరఖాస్తులకి నిజామాబాదు జిల్లా గంధాలయసంస్థ కార్యదర్శికి వ్రాయాలి

ఖమ్మంజిల్లాలో గ్రామీణ విద్యుదీకరణకు నిధులు

హైదరాబాద్, జూలై 7

ఆంధ్రప్రదేశ్‌లో 86 గ్రామాలకు కొత్తగా విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించేందుకు మరో రెండు పథకాలు అమలు పరచడానికిగాను గ్రామ పాంతాల విద్యుదీకరణ వ్యవహారాల సంస్థ 86 లక్షల రూపాయలకు పెగా రుణం మంజూరు చేసింది

వీటిలో ఒక పథకాన్ని తూర్పుగోదావరి జిలాలో రంపచోడవరంతాలూకాలో మూడు సంవత్సరాలలోగా అమలు పరుస్తారు ఈ పథకం కింద సాగు నీటిక 80 పంపులకూ, వెనుకబడిన 28 గ్రామాలలో పరిశ్రమలకూ ఇంతేకాక 1900 గృహాలకూ, వాణిజ్య సంస్థలకూ విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పిస్తారు. 20 వీధిదీపాలకూడా ఏర్పాటు అవుతాయి

రెండవ పథకం ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో అమలు పరుస్తారు. ఇది రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది ఇందువల్ల పధానంగా నెలిపాకలోని పాథమిక ఆరోగ్య కేంద్రానికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది ఎనిమిది గ్రామాలలో పొలాలకు నీరు తోడిపోసే 80 పంపులకూ, నాలుగు చిన్న పరిశ్రమలకూ విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పిస్తారు. ఇంతేకాక 264 ఇండకూ, వాణిజ్య సంస్థలకూ విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

గ్రామ పాంతాల విద్యుదీకరణ వ్యవహారాల సంస్థ ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 2700 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు 68 పథకాల అమలు నిమిత్తం 25 కోట్ల రూపాయలకు పెగా రుణం మంజూరుచేసింది.

కనపర్తిగ్రామంలో 30 వేల చోరీ

హుజూరాబాద్, జూలై 7

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా కనపర్తి గ్రామానికి చెందిన యాంసాని వెంకయ్య, కన్కయ్య ఇంట్లో దొంగతనం జరిగి 30 వేల విలువగల వెండి, బంగారు ఆభరణాలు పోయినాయి.

ఇంటిపైకప్పుతీసినిసి, ఇంట్లో చొరబడి అందర్నీ ఒకగదిలో బంధించి, వెండి బంగారుఆభరణాలను కొంత నగదును మొత్తం30వేల విలువగల వాటిని తీసుకొని దొంగలు పరారైనట్లు ఇక్కడకు అందిన సమాచారంవలన తెలుసుంది

జమ్మికుంట పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ యాదగిరి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

12న గుంటూరులో రాష్ట్ర రజక మహాసభ

విజయవాడ, జూలై 7

రాష్ట్ర రజకజన సేవాసంఘ మహాసభలు, రాష్ట్ర రజకోద్యోగుల సంక్షేమ సంఘ మహాసభలు, రాష్ట్రసంఘ ఆధ్వర్యమున గుంటూరులో ఈ నెల 12, 13 తేదీలలో పభుత్వ సాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవనమునందు జరుగుతాయి. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్రమంత్రులు, పముఖ సంఘ నాయకులు, కార్యకర్తలు చాలామంది పాలొంటారు

12వ తేదీ సాయంకాలము: శ్రీ కొత్త రఘురామయ్య, (కేంద్రపార్లమెంటరీ వ్యవహారముల మంత్రి), శ్రీజలగం సుబ్బారావు, (సహకార శాఖామంత్రి), శ్రీ చనుమోలు వెంకటరావు, (పి.డబ్ల్యు.డి. రవాణారులు భవనముల మంత్రి) శ్రీ పలా సుబ్బారాయుడు, (మున్సిపల్ శాఖా మంత్రి), శ్రీమతి విజయరామానుజం, (యమ్.యల్ ఎ.), శ్రీ వేతోలు హనుమయ్య, ఇతర పముఖులు ప్రసంగిస్తారు.

సంక్షేమ సంఘ సమావేశములో శ్రీ పేమవరపు వెంకటేశ్వర్లు పముఖ సాంఘిక సేవా కార్యకర్త, మరియు యితర రజకులు, కళాకారులకు సన్మానములు 13వ తేదీలో శ్రీ మండలి వెంకట కృష్ణారావు (విద్యాశాఖామంత్రి) శ్రీ బాట్టం శ్రీరామమూర్తి (సాంఘిక సంక్షేమశాఖామంత్రి) శ్రీ పగడ కోటయ్య, శ్రీ జి. రాజారామ్, శ్రీ కాసు వెంగళరెడ్డి, శ్రీ సి నారాయణదాసు పసంగిస్తారు

రజకవృత్తిదారుల సాంఘిక, ఆర్థిక, రాజకీయ పురోభివృద్ధికి అన్ని సమస్యలు సాకల్యముగా పరిష్కారి నిర్ణయాలు గైకొనవలసి ఉన్నది కావున రజకజన సేవా సంఘ కార్యకర్తలు అభిమానులు పాలొని సభలను జయప్రదం చేయగలరని శ్రీ మల్లం పద్మనాభం పిలుపునిచ్చారు

మెదక్‌లో వయోజన విద్యా కేంద్రం ఏర్పాటు

సంగారెడ్డి జూలై 7

మెదక్ పట్టణంలో లయన్స్ క్లబ్ నెలకొల్పిన వయోజన విద్యాకేంద్రానికి జిలా కలెక్టర్ మహమ్మద్ మహమూద్ అలీ ఈ నెల 9వ తేదీన పారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు సబ్ కలెక్టర్ మునిసిపల్ చైర్మన్ కూడా హాజరయినారు

అపరేషన్ లేకుండానే మొలలు ముడుచుకు పోయేటట్లు చేస్తుంది.



దురదను అరికట్టుతుంది, నివిపిల్లో బాధను తగ్గిస్తుంది.
అట్టడుగున పరుగు బాగా అతి వచ్చే 50 గ్రా.ల, జ్యూబులలో మరియు 30 గ్రా.ల, జ్యూబులలో కూడ అన్ని మందుల షాపులలో లభించుచున్నది.

ప్రిపరేషన్ హెచ్

*Regd. User of TM Geoffrey Manners & Co Ltd

115 PH-BIR Tel

హైదరాబాద్ జిల్లా లోనూ మరియు పరిసరాలలో గల ప్రతి పండించే వారికి గమనిక

హైదరాబాద్ జిల్లాలోనూ మరియు పరిసరాలలో ప్రతి పండించేవారు తమ ఉత్పత్తులను విక్రయించుటకుగాను వీలుగా ది దివాన్‌బహదూర్ రాంగోపాల్ మిల్స్ లిమిటెడ్ వారు హైదరాబాద్ నగరంలో మొదటిసారిగా జిన్నింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లోని తమ మిల్లు ఆవరణలో స్థాపించారని తెల్పుటకు సంతోషిస్తున్నారు.

వివరాలకు ఫ్యాక్టరీ టెలిఫోన్ నెం: 72678. 72659 ద్వారా సంప్రదించండి.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన

ఇరవ పంచవర్ష పణాళిక కాలంలో కోత ఉత్పత్తిని అభివృద్ధిపర్చే నిమిత్తం సాలుకు రు 300 లక్షలకు పెగా సివిల్ పనులకుగాను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొన్ని విసరణ పథకాన్ని చేబట్టుచున్నది

సివిల్ పనులు దిగువ తెల్పిన విధంగా మా సివిల్ కాలరీలో గలవు.

కొత్తగూడెం కాలరీస్	
ఇల్లందు కాలరీస్	ఖమ్మం జిల్లా
మణుగురు	
గోదావరి ఖని కాలరీస్	కరీంనగర్ జిల్లా
బెల్లంపల్లి	
మందమర్రి	ఆదిలాబాద్ జిల్లా
రామకృష్ణాపూర్	

రైల్వేలు పి డబ్ల్యు డి, ఎలక్ట్రికల్ బోరు, మరియు మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులలో రిజిస్టరైన పనుల కంట్రాక్టరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో రిజిస్టరు చేసుకొనవలెను మరియు టెండరు పిలువబడినపుడు టెండరు పాటనలు వారికి పంపబడును

రిజిస్ట్రేషన్ ఫారాలు సూపరింటెండింగ్ ఇంజనీరు (సివిల్ ఎస్. సి. కంపెనీ లిమిటెడ్: పోస్ట్ కొత్తగూడెం. కాలరీస్, ఖమ్మం జిల్లా మరియు సూపరింటెండింగ్ ఇంజనీరు (సివిల్), ఎస్ సి. కంపెనీ లిమిటెడ్. బెల్లంపల్లి, ఆదిలాబాదు జిల్లా నుండి పొందవచ్చును.

జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పోస్ట్,
ఖమ్మం జిల్లా (ఆం ప్ర)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన క్వాంటిటీల మొలాసెస్‌ను ఆంధ్రప్రదేశ్ పభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ, వత్కిర్‌నగర్‌కు రవాణా చేయుటకు సీలువేయబడిన టెండర్ల ఆహ్వానించబడుచున్నవి

I మెస్సర్స్ ఏలూరు కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ, ఏలూరు (ఆం.ప్ర.) నుండి 1100 ఎమ్ టన్నుల మొలాసెస్‌ను లేదా మరోవిధంగా.

II బోడవరం కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ గోదావరి, ఆం.ప్ర. జిల్లా నుండి 600 ఎం టన్నుల మొలాసెస్‌ను.

మరియు

III దక్కన్ సుగర్స్ అండ్ ఆల్కహాల్ కంపెనీ లిమిటెడ్, సామర్లకోట (తూర్పు గోదావరి జిల్లా) నుండి 700 టన్నుల మొలాసెస్‌ను

వాస్తవిక టెండరు మరియు ఉప్పందించబడిన నిబంధనల కాపీని ఈ కార్యాలయము నుండి లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ, వత్కిర్‌నగర్, ఖైరతాబాద్ రోడ్, హైదరాబాదు-600004, కార్యాలయమునుండి గాని పనిచేయు రోజులలో రు. 2/-లు తెల్పించి పొందవచ్చును టెండరుదారుపై సుగర్ ఫ్యాక్టరీలనుండి వత్కిర్‌నగర్‌కు టన్ను మొలాసెస్‌ను రవాణా చేయుటకు రవాణా రేటును పేర్కొనాలి పేర్కొన్నట్టి రేటు లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ఛార్జీలతో సహా ఉండాలి

టెండరు దిగువ సంతకం చేసినవారికి 16-7-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలోగా అందునట్లు పంపాలి టెండరతో రు 20,000/- ల దరావతు పెకాన్ని హైదరాబాదులో షెడ్యూల్డు బ్యాంకులోనైనా చెల్లించునట్లు డిమాండ్ డ్రాఫ్టు లేదా కొట్కాంగా పంపాలి.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ పభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీ,
వత్కిర్‌నగర్

A.A./NSF-40

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ సర్కిల్ నెం 8 నిజామాబాదు (ఎలమ్మ గుట్ట)

టెండరు ప్రకటన నెం. 5/1974-75

దిగువ తెల్పిన పనులకు ప్రముఖ కంపెనీలు మరియు పనికెదుగుగా తెల్పిన తరగతిలోని కంట్రాక్టర్ల నుండి తేది 10.7.1987 వారి కి ఓ ఎం. ఎస్ నెం. 1077 ప్రకారము రిజిస్టరైన) సూపరింటెండింగ్ ఇంజనీరు. పి డబ్ల్యు. డి ఇరిగేషన్ సర్కిల్ నెం. 8 నిజామాబాదు చే సీలువేయబడిన టెండరు 9-8-1974 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి మరియు అదే రోజున మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరయ్యే టెండరరు సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఫారము వెల	టెండరుతో జతపర్చ వలసిన దరావతు మొత్తం	దరావతు పెకాన్ని మరియు టెండరు షెడ్యూళ్ళు అరిదుకు ఎవరి పేరిట చెల్లించవలెను	టెండరు షెడ్యూళ్ళు అరిదుకు ఎక్కడ	టెండరు షెడ్యూళ్ళు అందే చివరి తేదీ	టెండరు షెడ్యూళ్ళు తెరువబడు తేదీ	టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూట్ చేయవలసిన తరగతి
1	2	3	4	5	6	7	8	9	10
1.	మెదక్ జిల్లా, జహీరాబాద్ తాలూకా జాంగిలో జాంగే మత్తడి నిర్మించుట మిగిలిన పని.	ఎల్. ఎస్. రు. 2,750/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి డబ్ల్యు డి. డివిజన్ మెదక్	12 నెలలు	రు 20.00	1.8.1974	5.8.74 మరియు 6.8.74	III వ తరగతి

1. టెండరు ఈ కార్యాలయం నుండి సరఫరా చేయబడిన నిర్ణీత పారంలో వుండాలి టెండరు షెడ్యూలును సూపరింటెండింగ్ ఇంజనీరు. పి డబ్ల్యు డి ఇరిగేషన్ సర్కిల్ నెం. 8, నిజామాబాదు కార్యాలయం నుండి టెండరు షెడ్యూళ్ళు అరిదుకు అవసరమయ్యే చలానాతో బాటుగా లిఖిత పూర్వకమగు దరఖాస్తును వ్రాసి పొందవచ్చును టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు అభిలాషగల టెండరరు ఈ కార్యాలయము నుండి వీనిని పై తెలిపిన తేదీలలో పనిచేయు రోజులలో కార్యాలయపు వేళల్లో స్వయంగా పొందుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి
2. పై తెల్పిన గడువు తేదీకి తదుపరి వచ్చిన దరఖాస్తుల పరిశీలింపబడవు
3. టెండరర్లు, టెండరు షెడ్యూళ్ళకు పంపే మా దరఖాస్తులతో బాటుగా ఎమ్ ఓ సీ సర్వీస్ నాత్యాన్ని సూపించాల్సి వుంటుంది పెకాన్ని దరఖాస్తులతో మరియు షెడ్యూళ్ళ డెలివరీ తీసుకొనే సమయంలోనూ పొందుపర్చని పక్షంలో టెండరు షెడ్యూళ్ళు ఇవ్వబడవు. పై తెల్పిన గడువుకు తదుపరి టెండరు షెడ్యూళ్ళు ఇవ్వబడవు. మరియు అసంపూర్ణంగా వచ్చిన దరఖాస్తులు లేదా సమయ తదుపరి పోస్టు ద్వారా వచ్చినవి తిరస్కరింపబడును
4. టెండరు షెడ్యూళ్ళ అరిదును పై తెల్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరిట పనికెదుగుగా తెల్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కాకుండా టెండరులో హెడ్ ఆఫ్ ఎకౌంట్ "882 క్యాప్ రెమిటెన్సెస్ అండ్ అడ్జస్టుమెంట్ బిట్వీన్ ఆఫీసర్ అండ్ రిందరింగ్ ఎకౌంట్సు చాట్ సీమ్ ఎ జి ఎకౌంట్ ఆఫీసర్స్ (బి: పి డబ్ల్యు రెమిటెన్సెస్ ఇంటూ ట్రెజరీ III) ఇ ఆర్ కు తెల్పింపాలి టెండరు షెడ్యూళ్ళ అరిదుకు మనియార్డరు డిమాండ్ డ్రాఫ్టు అంగీకరించబడవు ఒకసారి స్వీకరించ బడిన టెండరు షెడ్యూళ్ళ అరిదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.
5. పై తెల్పిన దరావతు పెకాన్ని పనికెదుగుగా తెల్పిన